
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

పెద్దపల్లి

మంగళవారం ■ 22-8-2017

విద్యార్థుల విజయం

- పాఠశాల తెరవాలని పలు ఆందోళనలు
- ఎట్టకేలకు స్పందించిన అధికారులు
- తెరుచుకున్న బ్రాహ్మణపల్లి పాఠశాల

8లో



పాఠశాలను ప్రారంభించి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న టీచర్

బ్రాహ్మణపల్లి విద్యార్థులు విజయం సాధించారు... విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని నెల రోజుల క్రితం బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ అధికారులు మూసివేశారు. ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపి, విద్యార్థులను ఇతర పాఠశాలల్లోకి వెళ్లాలని టీసీ తీసుకోవాలని ఆదేశించారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పాఠశాల భవనంపైకెక్కి ఆందోళన చేశారు. అలాగే ఎంఈవోను పాఠశాలలో నిర్బంధించి నిరసన తెలిపారు. అలాగే పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట విద్యార్థులు ఆందోళన చేపట్టి ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. పలు ఆందోళనలు చేసినా అధికారులు స్పందించలేదు. దీంతో హైకోర్టును ఆశ్రయించడంతోపాటు విద్యార్థులు లేఖలు రాశారు. ఈ క్రమంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైన జడ్జికి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల మూసివేతపై వివరించారు. డీఈవో వెళ్లకుండ కారును అడ్డుకొని స్పష్టమైన హామీ ఇచ్చే వరకు వదిలేది లేదని బైఠాయించారు. సోమవారం పాఠశాల విడుదల చేస్తామని డీఈవో హామీ మేరకు పాఠశాల తెరవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

- అక్టోబర్ 5న సింగరేణిలో ఎన్నికలు
- సెప్టెంబర్ 14 నుంచి 16వరకు నామినేషన్లు
- 19న ఉప సంహరణ
- 20న నామినేషన్ల పరిశీలన, గుర్తుల కేటాయింపు
- 17సంఘాలకు పోటీ చేసే అర్హత
- నేటి నుంచి సింగరేణిలో ఎన్నికల కోడ్

-గోదావరిఖని

నల్లనేలపై ఎన్నికల నగారా



9లో

సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు సైరన్ మోగింది. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సమావేశంలో అక్టోబర్ 5న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. సింగరేణిలో 6వసారి జరుగుతున్న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. అక్టోబర్ 5న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలు విడుదల చేస్తారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లో మార్పు లేకుండా ఎన్నికలు నిర్వహించడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ప్రతినిధులు ఎన్నికల సమావేశాన్ని బహిష్కరించారు. నోటిఫికేషన్ విడుదల కావడంతో మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోంది. కార్మికుల ప్రయోజనాలు, డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం ప్రకటించే అవకాశం లేదు.



కిటకిటలాడిన ఆలయాలు

20

పూజలు చేస్తున్న భక్తులు

గొల్ల, కుర్మలకు ప్రభుత్వం అందించిన గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. తమిళనాడు నుంచి కొనుగోలు చేసిన గొర్రెలు ఇక్కడి వాతావరణానికి తట్టుకోలేక పోతున్నాయి. ఈ ప్రాంత వాతావరణానికి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు ప్రాంత గొర్రెలను కొనుగోలు చేయాలని గొల్లకుర్మలు కోరుతున్నారు. అందుకు ప్రభుత్వం అంగీకరించడంతో అధికారుల బృందం నెల్లూరుకు వెళ్లి గొర్రెల లభ్యతపై ఆరా తీస్తున్నారు.

ఇక నెల్లూరుగొర్రెలు



- అస్వస్థతకు గురై మృతి చెందుతున్న తమిళనాడు గొర్రెలు
- నెల్లూరుకు బయలుదేరిన అధికారుల బృందం
- గొర్రెల పంపిణీ వేగవంతానికి చర్యలు

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి 6లో

క్యారమ్స్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్..!

ఇంటర్వ్యూ



- క్యారమ్స్ ఆటగాళ్లకు ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలు
- ప్రపంచ స్థాయిలో 24 దేశాల్లో మంచి ఆదరణ
- అంతర్జాతీయంగా మనదేశ ప్లేయర్లకే టాప్ ర్యాంకులు
- ప్రపంచ క్యారమ్స్ ఛాంపియన్ కె.శ్రీనివాస్

- జ్యోతినగర్ 20

రైతులు ఆధార్ లింక్ చేసుకోవాలి

- నెలాఖరులోపు పీఎంఎఫ్‌బీవై ప్రీమియం చెల్లించాలి
- జగిత్యాల లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ



ఇంటర్వ్యూ

జగిత్యాల అగ్రికల్చర్: పంట రుణాలు పొందిన రైతులు సంబంధిత బ్యాంకులకు వెళ్లి క్రాప్ ఇన్సూరెన్స్‌కు ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంఅందించే 7శాతం వడ్డీ రాయితీ వర్తించదని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ గౌతమ్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పంట రుణాల పరిస్థితి, క్రాప్ ఇన్సూరెన్స్, ముద్ర రుణాలు, రుణ మాఫీ నిధుల పూర్తి వివరాలను ఆంధ్రజ్యోతితో వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: జగిత్యాల జిల్లాలో పంట రుణాల టార్గెట్ ఎంత? ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు?

లక్ష్మీనారాయణ: జిల్లాకు ఈ సంవత్సరానికి మొత్తం రూ.1307 కోట్ల పంట రుణాలు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రూ.784 కోట్లు ఇవ్వాలన్న లక్ష్యానికి ఆగస్టు ఒకటో తేదీ వరకు 248 కోట్ల రూపాయల వరకు అందజేశాం. ఒకటో తేదీ తర్వాత నుంచి పంట రుణాల పంపిణీ వేగంగా సాగుతోంది. రబీ సీజన్‌లో రూ.523 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.జిల్లాలో ఆంధ్రబ్యాంక్, కెడీసీసీ బ్యాంకులు లక్ష్యానికి దగ్గరగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు ఏవిధంగా ఉంది?

లక్ష్మీనారాయణ: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి సాగు చేసిన రైతులు ఈనెల 31వ తేదీలోగా పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలి.లేనిపక్షంలో బీమాకు అనర్హులవుతారు. వ్యవసాయ అధికారుల ద్వారా రైతులను చైతన్యపరిచి పంట రుణాలను రెన్యువల్ చేసుకునేలా చర్యలు చేపడుతున్నాం. బ్యాంకర్లతో మాట్లాడి జాప్యం చేయకుండా వెంటనే రెన్యువల్ చేయడంతోపాటు బీమా పథకంలో రైతులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వం విడుదల చేసిన నాలుగో విడత రుణ మాఫీ నిధులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

లక్ష్మీనారాయణ: జగిత్యాల జిల్లాకు నాలుగో విడత కింద రూ.109,64,83,628 రావాల్సి ఉంది. ఇందులో ఎస్‌బీఐ, యూబీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐకి సంబంధించి ఇంకా రూ.15.32 కోట్ల రుణమాఫీ నిధులు రావాల్సి ఉంది.ప్రభుత్వం నుంచి రాగానే సంబంధిత రైతుల ఖాతాలో వేసేవిధంగా చర్యలు చేపట్టాం.

ఆంధ్రజ్యోతి: పంట రుణాల పంపిణీలో బ్యాంకులు జాప్యం చేస్తున్నాయనే రైతుల ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

లక్ష్మీనారాయణ: రైతులు బ్యాంకుల్లో పంట రుణాలను తీసుకోవడానికి వెళ్లేటప్పుడు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకెళ్లాలి. బ్యాంక్ నిబంధనల ప్రకారం ధ్రువీకరణ పత్రాలన్నీ ఇస్తే బ్యాంకులు పంట రుణాలను వెంటనే ఇస్తాయి. అన్ని పత్రాలను సమర్పించినా పంట రుణాలను ఇవ్వడంలో జాప్యం చేస్తే మా దృష్టికి తీసుకురావాలి. సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాం.రుణాలు పొందిన రైతులు సంవత్సరంలోపు పంట రుణాలను చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ పొందాలి. సంవత్సరం దాటితే ప్రభుత్వం ఇచ్చే రాయితీలను కోల్పోవాల్సి ఉంటుంది.

టెక్నాలజీ





మీ చేతిలోనే

సీసీ కెమెరా..!


- స్మార్ట్‌ఫోన్‌ను కెమెరాగా మార్చుకునే అవకాశం
- ప్రత్యేక యాప్‌లతో సీసీ రికార్డింగ్

మెట్‌పల్లి: ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో స్మార్ట్‌ఫోన్ లేనిదే ఏ పని కావడం లేదు. ప్రతి ఇంట్లో స్మార్ట్‌ఫోన్లు దర్శనమిస్తుంటాయి. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ సహకారంతో ప్రస్తుతం స్మార్ట్‌ఫోనే సీసీ కెమెరాగా కూడా ఉపయోగ పడుతున్నాయి. అరచేతిలో ఇమిడిపోయే స్మార్ట్‌ఫోన్‌తో మీ ఇంటి వద్ద, ఇంట్లో ఏం జరుగుతుందో చూసుకునే అవకాశాన్ని స్మార్ట్‌ఫోన్లు కల్పిస్తున్నాయి.నేరాల నియంత్రణ కు, పలు కేసుల పరిశోధనలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలను బిగించడానికి సుమారు రూ. 50 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఇటీవల వచ్చిన పలు ప్రత్యేక ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారా కేవలం రెండు స్మార్ట్ ఫోన్లు మన చేతిలో ఉంటే ఇంట్లో సీసీ కెమెరా ఉన్నట్లే. ఈ అరుదైన టెక్నాలజీపై 'ఆంధ్రజ్యోతి' అంది స్తున్న ప్రత్యేక కథనమిది.



తక్కువ ఖర్చుతో సీసీ కెమెరా ఏర్పాటు...

రెండు ఆండ్రాయిడ్ ఫోన్లు మన వద్ద ఉంటే ఇంట్లో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునే అవకాశముంది. ఇందుకు రెండు బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయాలి. ప్రత్యేక యాప్ ద్వారా కాస్త తక్కువ ఖర్చుతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవచ్చు. దీంతో ఖర్చు ఆదాకావడంతో పాటు సొంతంగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నామన్న అనుభూతి కలుగుతుంది.





కావాల్సినవి రెండు స్మార్ట్‌ఫోన్లు..

ఇంట్లో ప్రత్యేక సీసీ కెమెరాల అవసరం లేకుండానే స్మార్ట్ ఫోన్‌నే సీసీ కెమెరాగా వినియోగించే అవకాశముంది. ముందుగా రెండు స్మార్ట్ ఫోన్‌లలో 'ఫ్రీ వైఫై కెమెరా' ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఒక ఫోన్‌ను రిసీవర్‌గా, మరో ఫోన్‌ను రికార్డర్‌గా సెట్ చేసు కోవా లి. రిసీవర్‌గా ఉన్న ఫోన్‌ను వెంట ఉంచుకొని,రికార్డర్‌గా సెట్ చేసిన స్మార్ట్‌ఫోన్‌ను ఇంట్లో అన్ని కనిపిస్తూ రికార్డ్ అయ్యే విధంగా ఏర్పాటు చేయాలి. ఇప్పుడు మనం సెట్ చేసిన రికార్డర్ అక్కడ జరుగుతున్న దృశ్యాలను రికార్డ్ చేస్తూ మన రిసీవర్ ఫోన్‌కు ఎప్పటికప్పుడు చూపుతుంది. ఈ సింపుల్ టెక్నాలజీతో మన ఇంట్లో జరిగే విషయాలన్నీ ఇట్టే తెలుసుకోవచ్చు.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:
1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకుఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4) ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6) మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటి గంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం 4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన,ధర్మధర్శనం.
9) సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసంధానం.



10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం,కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

పీఈటీలకు పదోన్నతి కల్పించాలి

- జిట్టబోయిన శ్రీను, పీఈటీ యూనియన్ జిల్లా ఈసీ మెంబర్

వెల్గటూర్: ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీలను ప్రభుత్వం పీడీలుగా పదోన్నతి కల్పించాలి. ప్రతీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి. విద్యార్థులు ఇతర ప్రదేశాలకు ఆటలు ఆడడానికి వెళ్లడానికి రవాణా భత్యం చెల్లించాలి. అందుకుగాను పాఠశాలకు ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయాలి. ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం సైన్స్ ల్యాబ్, లైబ్రరీలకు నిధులు కేటాయిస్తున్నట్లుగానే ప్రతీ సంవత్సరం ప్రభుత్వం ఆటల నిర్వహణకు నిధులు కేటాయించాలి. అన్ని శాఖలలో నియామకాలకు క్రీడాకారులకుఉన్న రెండుశాతం రిజర్వేషన్ జీవోను ప్రభుత్వం అమలు చేయాలి. జాతీయ స్థాయి క్రీడాకారులకు తగిన పోత్సాహం అందించాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలకు నిధులు కేటాయించాలి.



ఉద్యోగి వాయిస్

రైతులకు బేడీలు వేయించినందుకేనా.. కేసీఆర్‌కు అవార్డు

● పీసీసీ సభ్యులు ఈర్ల కొమురయ్య

పెద్దపల్లిటౌన్: ఖమ్మం జిల్లాలో గిట్టుబాటు కోసం నిరసనలు తెలిపిన రైతులకు బేడీలు వేసి తీసుకుపోయనందుకా.. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతు నాయకుడని కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించిందా అని పీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసి ఈర్ల కొమురయ్య ప్రశ్నించారు. స్థానిక ఐబీ అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్చి , పసుపు రైతులు గిట్టుబాటు ధరలేక ఎంతో మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అలాగే నాలుగు విడుతల్లో పంట రుణమాఫీ చేస్తే అవి వడ్డీలకే సరిపోయాయన్నారు. నోట్ల రద్దు చేసినప్పుడు ఏడ్చుకుంటా ఢిల్లీ వెళ్లిన కేసీఆర్ నవ్వుకుంటూ వచ్చాడన్నారు. నగదు డబ్బులు దొరకక రైతులు పెట్టుబడుల కోసం నానా తంటాలు పడ్డారని తెలిపారు. రైతులకు ఇన్ని విధాలుగా ఇబ్బందులు కలిగించిన కేసీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. రైతులను కష్టాలకు గురిచేసి పైరవీలతో తెచ్చుకున్న అవార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంథెన నర్సింగ్, బుషనవేన సురేష్‌గౌడ్, పర్వర్, కడార్ల శ్రీనివాస్, గంగుల సంతోష్, జయదేవ్, భరత్, సూర్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రేపు పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం ఈనెల 23న పెద్దపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నారు. మంథని రోడ్డులో రాఘవ పూర్ శివారులోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11గంటల నుంచి రామగుండం పర్యావరణ బోర్డు అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నారు. ప్రజలతోపాటు, నాయకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

కేశోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ లీజు పొడిగింపు

● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: జిల్లాలోని పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని కేశోరాం సిమెంట్ పరిశ్రమకు కావాల్సిన చలువ రాయి (లైన్ స్టోన్) కోసం గతంలో తీసుకున్న భూముల లీజులను 50 సంవత్సరాలకు పొడిగిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిమెంట్ తయారీకి ఉపయోగించే చలువ రాయి నిక్షేపాలు తక్కళ్లపల్లిలోపి సర్వే నంబర్ 53 నుంచి 67 నంబర్, 70 నుంచి 82 నంబర్, 85/2 నుంచి 85/6 నంబర్, 86 నుంచి 91వ సర్వే నంబర్‌తోపాటు 93వ సర్వే నంబర్‌లో 122 ఎకరాల 28 గుంటల భూమిని కేశోరాం కంపెనీ 2002 డిసెంబర్ 23న లీజుకు తీసుకున్నది. ఆ సమయంలో ఇందులో చలువ రాయిని తీసుకునేందుకు 2022సంవత్సరం వరకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే మరో 30 సంవత్సరాలకు సరిపడా నిక్షేపాలు ఉండడంతో లీజు పొడిగింపు కోసం కంపెనీ యాజమాన్యం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నది. వాటిని పరిశీలించి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అనుమతుల కోసం ఫైల్‌ను పంపించారు. ఆ శాఖలు అందుకు అనుమతించడంతో లీజును 2052 డిసెంబర్ 22వ తేదీ వరకు పొడిగిస్తూ సోమవారం రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ జీఓ నంబర్ 60 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

నాడు తండ్రి.. నేడు తల్లి అనారోగ్యంతో మృతి

● అనాథలైన ముగ్గురు పిల్లలు
● విరాళాలతో అంత్యక్రియలు

ధర్మారం: ధర్మారంలో ఓ అనాథ మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. అంత్యక్రియలకు డబ్బులు లేకపోవడంతో ధర్మారానికి చెందిన కొందరు యువకులు విరాళాలు పోగుచేసి అంత్యక్రియలు చేశారు. ధర్మారంలో గడిచిన కొన్నేళ్ల క్రితం నుంచి బుర్ర పద్మ, మధులు నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు నరేష్, రమ్య, అఖిల ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే 10ఏళ్ల క్రితం భర్త మధు అనారోగ్యంతో మృతి చెందాడు. భార్య పద్మ ధర్మారంలో కూలీ పనులు చేసుకుంటు పిల్లలను పోషించుకుంటుంది. ఇటీవల పద్మ అనారోగ్యంతో పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందింది. ఆదివారం రాత్రి పద్మ మృతి చెందింది. సోమవారం ఆమె అత్యక్రియలకు పిల్లల వద్ద గవ్వ పైసా లేకపోవడంతో రోధిస్తూ ఉన్నారు. ఇదీ గమనించిన కొందరు యువకులు విరాళాలు పోగుచేసి అంత్యక్రియలు చేశారు. స్వయంగా ఆ యువకులే అందుబాటులో ఉండి అంత్యక్రియలు జరిపారు. తల్లిదండ్రులు ఇద్దరు మృతిచెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలకు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకొచ్చి వారికి నిత్యవసరమైన సరుకులను అందజేశారు. అనాథలను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఈఅండ్‌ఎం ఇంజనీర్లకు శిక్షణా తరగతులు

యైటింక్లయిన్‌కాలనీ: ఇటీవల ఈఅండ్‌ఎం ఇంజనీర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సోమవారం నిమ్ శిక్షణా తరగతులను జీఎం విజయబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. సంస్థ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కొత్తగా వచ్చే టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకుంటే పనితనం మెరుగుపడుతుందన్నారు. విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ కార్మికులతో స్నేహభావంతో మెలగాలని జీఎం సూచించారు.

శిక్షణా తరగతుల్లో చెప్పే అంశాలను పూర్తిగా అవగతం చేసుకుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం రవీందర్, నిమ్ డీజీఎం అశోక్‌చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● స్వచ్ఛ పక్వాడాలో ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి

గోదావరిఖని: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఊరు, జిల్లా, రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉంటుందని ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆర్‌జీ-1 పరిధిలోని జీడీకే 1 ఇంక్లైన్, సెక్టార్-2 డిస్పెన్సరీ, ఏరియా ఆసుపత్రి, సింగరేణి పాఠశాల, జీఎం కార్యాలయాల్లో స్వచ్ఛ భారత్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా మాట్లాడారు. మార్పు అనేది మన నుంచే మొదలు కావాలని, ఇతరులకు అలవాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజున ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని, చెట్లను నరికివేయవద్దని, మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అలాగే మంగళవారం ఆర్‌సీఏఓ క్లబ్ నుంచి నిర్వహించే స్వచ్ఛ భారత్ పక్వాడా ర్యాలీలో సింగరేణీయులందరూ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం త్యాగరాజు, వన్‌గ్రూప్ ఏజెంట్ సాంబయ్య, డీజీఎం(పర్సనల్) బీ. హనుమంతరావు, ఏజీఎం ప్రసాద్‌రావు, అధికారులు రమణ, నవీన్, అంబటి శ్రీనివాస్, డేవిడ్ అభిలాష్, యూనియన్ నాయకులు ఆరెల్లి పోచయ్య, సారంగపాణి, యాదగిరి సత్తయ్య, షబ్బీర్ అహ్మద్, ఏసీఎంఓ మంత శ్రీనివాస్, డాక్టర్ ప్రదీప్, ఎస్టేట్ అధికారి హరినాథ్ పాల్గొన్నారు.



గని ఆవరణలో శుభ్రం చేస్తున్న జీఎం, అధికారులు, పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్మికులు

యైటింక్లయిన్‌కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 వకీల్‌పల్లె గనిలో సోమవారం యాజమాన్యం స్వచ్ఛపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా గని ఆవరణలో చెట్ల పొదల్లను తొలగించి, స్క్రాప్‌ను ఒకచోట చేర్చారు. బురదను తొలగించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, వెల్ఫేర్ అధికారి ప్రవీణ్‌లతో పాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించాలి



మట్టి వినాయకవిగ్రహాలను పరిశీలిస్తున్న జీఎం

యైటింక్లయిన్‌కాలనీ: పర్యావరణాన్ని రక్షించేలా కాలనీలో ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించి సహకరించాలని ఆర్జీ-2 జీఎం విజయబాబు సూచించారు. సోమవారం కాలనీలో మట్టివినాయక ప్రతిమల తయారీని పరిశీలించారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. ఇతర రాష్ట్రాల కళాకారులను పిలిపించి గడిచిన ఎనిమిది సంవత్సరాల నుంచి కాలనీలో మట్టి విగ్రహాలను తయారు చేయిస్తున్నట్టు తెలిపారు. ఇళ్ళలో పూజించేందుకు వీలుగా చిన్న ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కాలనీలు, పరిసర గ్రామాలకు అవసరమైన మట్టివినాయక ప్రతిమలు పంపిణీ చేసినట్టు తెలిపారు. యాజమాన్యం చేస్తున్న ఈ ప్రయత్నంతో మంచి మార్పు వచ్చిందన్నారు. మట్టి విగ్రహాలను పరిశీలించిన వారిలో ఎస్‌ఓటూ జీఎం రవీందర్, డీజీఎం ఎన్‌వీ రావు, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్‌ఎస్‌ఓ జానకిరామారావు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

లక్ష్మీనగర్: విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పలువురు ఆ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో విశ్వబ్రాహ్మణ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ముత్తోజు వీరబ్రహ్మాచార్యులు, పీ మహేందర్, కోశాధికారిగా వీరాచారి,ఉపాధ్యక్షులుగా తంగళ్లపల్లి బ్రహ్మాచారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక పరిషత్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వపరంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వేద పాఠశాలలు ఏర్పాటు చేయాలని, దేవాదయ అర్చక పరీక్షలల్లో ఉత్తీర్ణులైన వారిని వివిధ దేవాలయాల్లోఅర్చకులుగా నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. స్నేహసాహితి వ్యవస్థాపకుడు ఏలేశ్వరం వెంకటేషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు వెంకటాచారి, గోపాలచారి, సురేష్, చంద్రమౌళి, రాజేషం, సదానందం పాల్గొన్నారు.

జాగృతి విద్యార్థి సమాఖ్య సభ్యత్వం నమోదు

కోల్‌సిటీటౌన్: గోదావరిఖని మార్కండేయకాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో సోమవారం తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాఖ్య సభ్యత్వ నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్ తోట హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కండెం సురేష్, నాయకులు అందె సదానందం, రాజేందర్, రాజేష్‌యాదవ్, సాయికృష్ణ పాల్గొన్నారు.

కాలనీలో రజకసంఘ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ: కాలనీలో సోమవారం పట్టణ రజక సంఘ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ మాట్లాడారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు జరుపుతున్న పోరాటంలో రజకులంతా కలసిరావాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో బట్టలు శుభ్రంచేసే పనులను కాంట్రాక్టు విధానంలో కాకుండా టెండర్ విధానం ద్వారా రజకులకే ఇవ్వా లని డిమాండ్ చేశారు. రజకులకు లోన్లు ఇచ్చేలా పథకాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మామి డి ఆగయ్య, కొండపర్తి సంజీవ్, నాగెల్లి సాంబయ్య, బొడ్డుపల్లి రాయమల్లు, నిమ్మల సమ్మయ్య, కుమారస్వామి, ఓరగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

15ఏళ్ళలోపు వారికి రుబెల్లా టీకాలు వేయించాలి



మోడల్ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

లక్ష్మీనగర్: తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలు ఖచ్చితంగా రుబెల్లా నివారణ టీకాలు వేయించాలని బీజేపీ కార్పొరేటర్ జనగామ నర్సయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం కార్పొరేషన్ 10వ డివిజన్ జనగామాలో హైస్కూల్, ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ మెదడు వాపు, గుండె నొప్పి, విరేచనాలు, జలుబు, దగ్గు తదితర వ్యాధుల నివారణకు రుబెల్లా టీకాలు దోహదపడుతాయని తెలిపారు. 9వ డివిజన్ కార్పొరేటర్ పీచర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోత్స్నలత, ఆరోగ్య కేంద్రం ఏఎన్‌ఎం రమాదేవి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అంతర్గాంలో..

అంతర్గాం: లింగాపూర్ శివారులోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం రామగుండం జడ్పీటీసీ కందుల సంధ్యారాణి రుబెల్లా నివారణ టీకాలను ఏఎన్‌ఎంల బృందం పర్యవేక్షణలో వేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్శనపల్లి మల్లీశ్వరీ, మెడికల్ ఆఫీసర్ రాణి, సూపర్‌వైజర్ వసంత, ఏఎన్‌ఎం శిరీష, ఆశా వర్కర్ మంజుల, రజిత, పద్మ, రమ పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు



శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

కోల్‌సిటీటౌన్: హరహర మహాదేవ శంభో శంకరా.. అంటూ శివనామస్మరణలతో పారిశ్రామిక ప్రాంతం మార్మోగింది. శ్రావణమాసం సోమవారం ముగుస్తుండడం, అమావాస్య రావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. దీంతో సోమవారం తెల్లవారుజామునే 3గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. గోదావరిఖని కోదండ రామాలయం శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. తెల్లవారు జాము నుంచి అర్చకులు అత్తైన చంద్రశేఖరశర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య భక్తులు అభిషేకాలు చేశారు. తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగాయి. వేల సంఖ్యలో భక్తులు హాజరుకావడంతో శివాలయం కిక్కిరిసింది. శ్రావణమాసం సోమవారంతో ముగుస్తుండడంతో పాటు అమావాస్య రావడంతో అభిషేకాలు చేస్తే విశేష ఫలితం వస్తుందని భక్తుల విశ్వాసం. ఈ ప్రాంతంలోని పవర్‌హౌస్‌కాలనీ, మార్కండేయకాలనీలోని శివాలయం, భరద్వాజనగర్‌లోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలోని నందీశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో టీఆర్‌ఎస్ నాయకుడు కోరుకంటి చందర్, బీజేపీ నాయకుడు కౌశికహరి, నాయకులు పాతపెల్లి రవికుమార్, కార్పొరేటర్ నాయిని భాగ్యలక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు.

యైటింక్లయిన్‌కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: శ్రావణమాస చివరి సోమవారంను పురస్కరించుకుని సోమవారం విశ్వకర్మ శివాలయంలో ఆలయకమిటీ ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించింది. దేవీదేవతలకు విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈపూజాకార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మూడు దశాబ్దాలుగా

సమస్యల పరిష్కారంలో

కానుగంటి శ్రీనివాస్,
జిల్లా ప్రధాన కార్యదర్శి, పీఆర్‌టీయూ

ప్ర: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ఏ విధంగా పని చేస్తుంది?

జ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం మూడు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తుంది. ఆ పోరాటాల్లో సంక్షేమం కోసం వేలసంఖ్యలో జీఓలు తీసుకువచ్చి విజయం సాధించిన సంఘం పీఆర్‌టీయూ. ఉపాధ్యాయులుమౌలిక వసతుల కోసం సంఘం కృషి చే స్తుంది. అలాగే గతంలో బడిపంతుళ్లు బతకలేని స్థితి నుంచి ఉన్నతమైన జీవన స్థితికి తీసుకువచ్చేందుకు పని చేస్తాం.

ప్ర: ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలేమిటి?

జ: ప్రధానమైన సమస్య నూతనంగా ఎన్నికైన (2004 తరువాత) ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం ఉండడం, సమైక్య రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ హయాంలో రూ.398 జీతంతో నియామకమైన వారికి నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలి. సర్వీస్ రూల్స్ సాధించాం. కానీ జీఓ వెంటనే విడుదల కాలేదు. దీంతో బదిలీలు, పదోన్నతులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్ర: భవిష్యత్‌లో ఉపాధ్యాయులు ఏరకంగా సంఘం భరోసా ఇవ్వనున్నది?

జ: ఉపాధ్యాయుల స్థితిగతులు ఆదర్శవంతంగా, సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉండేలా పీఆర్‌టీయూ కృషి చేస్తుంది. రకరకాల విద్యా విభాగాలు కాకుండా ఒకే గొడుగు కిందకు విద్యా వ్యవస్థ వచ్చేలా కృషి చేస్తుంది.

-కోల్‌సిటీటౌన్

ఆంధ్రజ్యోతి
మంథని
4★
మంగళవారం 22 ఆగస్టు 2017
మంథని । ముత్తారం । కమాన్‌పూర్ । రామగిరి

ఉప్పట్లలో కొండ చిలువ హతం



మంథని రూరల్: మండలంలోని ఉప్పట్ల గ్రామంలో సోమవారం తెల్లవారు జామున కొండచిలువను గ్రామస్తులు హతమార్చారు. కొండ చిలువ రోడ్డు పక్కకు వెళుతుండగా గుర్తించిన యువకులు కట్టెలతో కొట్టి చంపారు. సుమారు తొమ్మిది ఆడుగులు ఉంది. గ్రామంలో కొండచిలువ రావడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు.

రహదారులు అస్తవ్యస్తం

● రోడ్లపైనే మురికి నీరు ● గ్రామాల్లో పొంచివున్న సీజనల్ వ్యాధులు ● పారిశుధ్యంపై దృష్టి సారించాలని ప్రజల వినతి

మంథని: నాలుగు రోజులుగా కురిసినా వర్షంతో అంతర్గత రహదారుల బురదమయంగా మారుతున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు బయటికి వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు వర్షం కురిసినా ఇదే పరిస్థితి నెలకొంది. మురికి కాల్వలు శుభ్రం చేయక పోవడంతో కొన్ని చోట్ల అవి కూలిపోగా మరికొన్ని చోట్ల మురికి కాల్వల అనవాల్లే లేకుండా పోయాయి. దీంతో వర్షానికి కురిసిన నీరు రోడ్లపైకి వచ్చి రోడ్లను బురదమయం చేయడంతోపాటు నీరు నిల్వ ఉంటుండటంతో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది. అధికారులు ముందస్తుగా గ్రామాల్లోని మురికి కాల్వలను, వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాల్సిన అత్యవసర పరిస్థితి నెలకొంది. మండలంలోని మల్లారం, గుంజపడుగు, మల్లేపల్లి, విలోచవరం, ఆరెంద, వెంకటాపూర్, నాగేపల్లి, ఎక్లాస్‌పూర్, సూరయ్యపల్లి, గుమునూర్, పుట్టపాక, మైగుపల్లి, కాకర్లపల్లి గ్రామాల్లో కొన్ని చోట్ల మురికి కాల్వలు, అంతర్గత రహదారులు సరిగ్గా లేవు. అధికారులు వెంటనే స్పందించి అంతర్గత రహదారులను మెరుగుపర్చడంతో పాటు మురికి కాల్వలను శుభ్రం చేయాల్సి ఉంది. వ్యాధులు ప్రబలకుండ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



గోపాల్‌పూర్‌లో నిల్వ ఉన్న నీరు

దోమల విజృంభణ



మెండె రాజయ్య, కాకర్లపల్లి

వాతావరణ మార్పు కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. గ్రామాల్లో రోడ్లు, మురికి కాల్వల్లో నీరు నిలిచిపోయి దోమలు పెరిగాయి. గ్రామ పంచాయతీ వారు వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలి. వాటార్ ట్యాంకులు, పైప్‌లైన్లు శుభ్రం చేయడంతోపాటు లీకేజీలను సరి చేయాలి.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



చంద్రు శ్రీనివాస్, గోపాల్‌పూర్

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఇప్పటికే గ్రామాల్లో చాలా మంది జ్వరాలు, వాంతులు, విరేచనాల బారిన పడి చికిత్స పొందుతున్నారు. ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు గ్రామాల్లో పర్యటించాలి. మందులు స్టాక్ ఉండేలా అధికారులు చర్య లు తీసుకోవాలి.

జాగృతి కవితాంజలి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

మంథని: జాగృతి కవితాంజలి కార్యక్రమ వాల్ పోస్టర్‌ను స్థానిక బతుకమ్మ చౌక్‌లో తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ సంగ్రామ్ సింగ్ ఠాగూర్ సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 24న పెద్దపల్లిలోని డీసెంట్ ఫంక్షన్‌హాల్ ఈ కవితాంజలి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆసక్తి గలవారు 9505603668 కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాగృతి నియోజకవర్గ కన్రు సురేష్, బొల్లం భూమేష్, కొమురయ్య, విశ్వవాణి, స్వప్న, రక్షక్, శరత్‌లు పాల్గొన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధుల నివారణ



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

కమాన్‌పూర్ : రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా వేయిస్తున్న ఎంఆర్‌టీ టీకాలతో తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యశోద అన్నారు. సోమవారం సిద్దిపల్లె యూపీఎస్ పాఠశాలలో టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మండలంలో వైద్య సిబ్బంది ఇప్పటి వరకు పిల్లలకు వేసిన తట్టు, రుబెల్లా టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు తప్పకుండ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉన్నారు.

గణేష్ ఉత్సవాలకు అందరూ సహకరించాలి

మంథని: గణేష్ ఉత్సవాలకు అందరు సహకరించాలని ఎస్‌ఐ ఉపేందర్‌రావు సూచించారు. సోమవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 25 నుంచి జరిగే నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు ప్రయత్నించాలన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు గోదావరిఖని ఏసీపీ వద్ద అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మీట్ యువర్ జీఎం సమస్యల వెల్లడి

మంథని(రామగిరి): సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లలో కార్మికుల సమస్యల పరిష్కారంపై సోమవారం నిర్వహించిన మీట్‌యువర్ జీఎం కార్యక్రమంలో కార్మికులు సమస్యలను వెల్లడించారు. జీఎం కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏడుగురు కార్మికులు తమ సమస్యలను వెల్లడించారు. కార్మికులు వెల్లడించిన సమస్యలపై జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, సోలోమన్, పర్సనల్ అధికారి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, మారుతీ, ఏస్టేట్ అధికారి హీరియా, ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు రఘువీరారెడ్డి పాల్గొన్నారు.



మీట్ యువర్ జీఎంలో సమస్య తెలుపుతున్న కార్మికుడు

రోడ్డు బాగు చేయాలని ఎంపీడీవోకు విద్యార్థుల లేఖ

ముత్తారం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రోడ్డు బాగు చేయాలని ఎంపీడీవోకు లేఖ పంపించారు. మండల కేంద్రంలోని ఒడ్డర కాలనీ నుంచి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారి పూర్తిగా బురదమయంగా మారడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నామని ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వర్షం పడితే కాలనీ నుంచి బయటికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.



పార్థీనీయంపై అవగాహన సదస్సు



మంథని(రామగిరి): రామగిరి మండలంలోని రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు పార్థీనియం(వయ్యారిబామా)అనే కలుపు మొక్కలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త భాస్కర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీటి పెరుగుదల వల్ల పంట నష్టంతో పాటు మానవులు వివిధ రకాల వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

ఖాళీ ప్రదేశాల్లో ఎక్కువగా పెరుగుతుందని, దీని నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలో రామగిరిఖిల్లా తరలివెల్లిన చందుపట్ల

మంథని(రామగిరి): శత్రుదుర్భేద్యమైన రామగిరిఖిల్లాను సోమవారం టీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి చలో రామగిరిఖిల్లా యాత్రను చేపట్టారు. శ్రావణ మాసంలో పవిత్ర సోమవారం రోజును పురస్కరించుకొని టీఆర్‌ఎస్ కార్యకర్తలతో ఉత్సాహంతో రామగిరిఖిల్లా యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ మండలాలకు చెందిన కార్యకర్తలు పెద్దఎత్తున సునీల్ రెడ్డికి ఘన స్వాగతం పలికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయనతోపాటు రామగిరిఖిల్లాకు బయలుదేరి వెళ్ళారు.

ఆయన వెంట ముత్తారం, కమాన్‌పూర్ మాజీ జెడ్‌పీటీసీలు నాగినేని జగన్‌మోహన్‌రావు, గంట వెంకటరమణరెడ్డి, టీఆర్‌ఎస్ శ్రేణులు తిరుమల్‌రావు, మేకల మారుతీ, భగవాన్‌రెడ్డి, ఎండీ రహీం, ప్రభాకర్, పూసాల ప్రసాద్‌లతో పాటు సునీల్‌సేవ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని ఆర్డీవోకు వినతి

మంథని(రామగిరి): సింగరేణి నిర్వాసిత ప్రాంతాల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని సోమవారం ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు తోట చంద్రయ్యలు ఆర్డీవో పద్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఆర్జీ-3 డివిజన్ పరిధీలోని శివరాంనగర్, కృష్ణనగర్,వకిల్‌పల్లి లో రోడ్లు, డ్రైనేజీలు, తాగు నీరు కరువుతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నరని పేర్కొన్నారు, తక్షణం వసతులు కల్పించే విధంగా సింగరేణి పై ఒత్తిడి పెంచాలని కోరారు.

ఇంటర్వ్యూ



పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

తాత రాజమౌళి, పంచాయతీ కార్యదర్శి

పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మంథని పట్టణంలో పారిశుధ్యంపై అధికారులు, పాలక వర్గం ప్రత్యేక దృష్టి సారించాం. పట్టణంలో ప్రతి రోజు పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడానికి దాదాపు వంద మంది కార్మికులను పలు షిఫ్టుల పద్ధతిలో పని చేయిస్తున్నాం.

కోర్లినేషన్ చేస్తున్నారా..?

ప్రతి రోజు వీధి దీపాలు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చడం, రోడ్లపైన ఎక్కువ చెత్తా, చెదారమున్న చోట ట్రాక్టర్‌తో శుభ్రపరుస్తున్నాం.

సమస్యల పరిష్కారానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు..?

పంచాయతీ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. వాడల్లో పారిశుధ్యం, అభివృద్ధిపై ఎలాంటి సమస్యలు లేకుండా సమీక్షించుకుంటూ ముందుకుపోతున్నాం.

- మంథని

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో

ప్రయాణికుల ఇబ్బందులు

● పట్టించుకోని ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు





కంకర పోసి వదిలేసిన రోడ్డు, అధ్వానంగా ఉన్న రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారుడు

అంతర్గాం: నలభై రోజుల నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం రోడ్డు ప్రయాణంలో నరకం అనుభవిస్తున్నప్పటికీ ఆర్‌అండ్‌బీశాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై నాలుగు మండలాలకు చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతర్గాం మండలంలోని మద్దిర్యాల నుంచి పొట్యాల పంచాయతీ పరిధి విస్సంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పాత తారురోడ్డును తవ్వించి కంకర వేసి వదిలేశాడు. ఫలితంగా అంతర్గాం, పాలకుర్తి, వెల్గటూరు, ధర్మారం మండలాల్లోని గ్రామాలకు వాహనాల్లో వేళ్లే ప్రయాణీకుల అవస్థలు వర్ణణాతీతంగా మారాయి. వాహనాలను నడిపే డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ సదరు కాంట్రాక్టర్, ఆర్‌అండ్‌బీశాఖ అధికారులు ప్రయాణీకుల అవస్థలు పట్టించుకోక పోవడం, ప్రజా ప్రతినిధులు సైతం మౌనం వహించడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీశాఖ, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రయాణీకుల అవస్థలు తీరుస్తారో లేదో వేచి చూడాల్సిందే.

మట్టి వినాయకులను వినియోగించాలి

● సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్



మట్టి విగ్రహాల వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీ

లక్ష్మీనగర్: గణపతి నవరాత్రుల సందర్భంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలనే ప్రతిష్టించాలని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్ విజ్ఞప్తి చేశారు. సోమవారం గోదావరిఖని కమిషనర్ కార్యాలయంలో మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహన కోసం నీడ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుగ్గల్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కొంతవరకు పరిరక్షించవచ్చునని సూచించారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, నాయకులు బాలరాజ్ కుమార్, రమేష్, మహేందర్, పైడిపల్లి సాయికృష్ణ పాల్గొన్నారు.

ఈడీ దూబేకు చేజారిన అవకాశం

జ్యోతినగర్: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టీపీసీ డైరెక్టర్(ప్రాజెక్ట్స్)గా ఎస్.కె.రాయ్‌ను పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలెక్షన్ బోర్డు కేంద్రానికి సిఫారసు చేసింది. సోమవారం ఢిల్లీలో జరిగిన ఇంటర్వ్యూలో దేశవ్యాప్తంగా ఉన్న 12మంది ఎన్టీపీసీ ఈడీలు పాల్గొన్నారు. రామగుండం ఎన్టీపీసీ ఈడీ దిలీప్‌కుమార్ దూబేకు డైరెక్టర్ అవకాశం చేజారింది. తూర్పు రీజియన్ ఈడీగా పనిచేస్తున్న ఎస్.కె.రాయ్‌ను పీఈఎస్‌బీ నామినేట్ చేసింది. అయితే వచ్చే నెలలో ఆపరేషన్స్ డైరెక్టర్ పోస్టు కోసం మరోసారి ఇంటర్వ్యూలు జరుగనున్నాయి.

హెచ్‌ఎంఎస్ గెలుపునకు కృషి చేయాలి

● హెచ్‌ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు సత్తయ్య

గోదావరిఖని: సెప్టెంబర్‌లో జరుగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆర్‌జీ-1 జీడీకే2వ గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గెలిచిన ఆర్‌జీ-1, 2 ఏరియాల్లో తమ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించామని, కార్మికులపక్షాన నిలబడి పోరాటం చేశామన్నారు. కార్మికులు పోరాట పటిమ ఉన్న తమ యూనియన్ వైపు చూస్తున్నారని సత్తయ్య తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘంగా అవకాశం ఇవ్వాలని కోరారు. సమవేశంలో నాయకులు రామస్వామి, ఎన్. గంగారాం, సత్యానారయణ, శ్రీనివాస్, కోటయ్య, నర్సయ్య, రాజేశం పాల్గొన్నారు.

24న కవి సమ్మేళనం

● జాగృతి జిల్లా అధికార ప్రతినిధి సదానందం

లక్ష్మీనగర్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 24న జిల్లా కేంద్రంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 4గంటలకు కవితాంజలి పేరుతో కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్టు జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అందె సదానందం తెలిపారు. సోమవారం గోదావరిఖని మార్కండేయకాలనీలోని జాగృతి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బాల్యం, జీవనవిధానం, వృత్తులు, భాష, సంస్కృతి, కళలు, ప్రకృతి తదితర అంశాలపై కవితలు రాయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో పాల్గొనే కవుల రచనలు పుస్తక రూపంలో తీసుకొస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 2,500మంది కవులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఆసక్తి ఉన్న కవులు 9866968504, 9885855666 నెంబర్‌లలో సంప్రదించి పేర్లునమోదు చేసుకోవాలని సదానందం సూచించారు. అనంతరం కవితాంజలి పోస్టర్లను ఆవిష్కరించారు. జాగృతి నియోజకవర్గ కన్వీనర్ ఎన్ రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు తిప్పని రాజేందర్, రాజేష్‌యాదవ్, సాయికృష్ణ, టీ రమేష్, టీ హరీష్, మురళీకృష్ణ, శ్రీను, ప్రతాప్ పాల్గొన్నారు.

కేశోరాంలో హరితహారం

పాలకుర్తి: కేశోరాం సిమెంట్ కంపెనీలో సోమవారం హరితహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం కాలుష్య నియంత్రణ మండలి సహాయ అధికారి జీ. లక్ష్మణ్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన కేశోరాం యాజమాన్యం మొక్కల పెంపకంపై చేపడుతున్న కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కంపెనీ ఇన్‌చార్జి సీహెచ్ శివనాగేశ్వర్‌రావు, జీఎం కేఎన్‌రావు, అధికారులు శేషన్‌రావు, శ్రీనాథ్‌కుమార్, సాయిఉదయ్‌భాను, జక్కంపూడి ప్రవీణ్‌కుమార్, కే సదానందం, కే శ్యాంసుందర్‌రావు, తారకరామయ్య పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

లక్ష్మీనగర్: గోదావరిఖనిలో సినీ నటుడు, కాంగ్రెస్ ఎంపీ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన చౌరస్తాలోని నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50మందికి పైగా చిరంజీవి అభిమానులు రక్తదానం చేశారు. పార్టీ నాయకుడు గంధం మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు గుమ్మడి కుమారస్వామి, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, తానిపర్తి గోపాల్‌రావు, గట్ల రమేష్, శ్రీనివాస్, తిరుపతి, కొలిపాక సుజాత, బొంతల రాజేష్, ఎన్ రవి కుమార్, సుతారి లక్ష్మణ్‌బాబు, దార కుమార్, తిప్పారపు శ్రీనివాస్, ముస్తాఫా పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజేష్	: లై
ఊర్వశి	: జయజానకినాయక
శ్రీనివాస	: నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	: ఫిదా

ట్రేడ్స్‌మెన్ల సమస్యలు పరిష్కరిస్తాం

● ఏఐటీయూసీ నాయకుడు డీ శేషయ్య



సమావేశంలో మాట్లాడుతున్న శేషయ్య

గోదావరిఖని: ఐదు సంవత్సరాలుగా గుర్తింపు కార్మిక సంఘం వైఫల్యంతో ట్రేడ్స్‌మెన్‌ల ఏ సమస్య పరిష్కారం కావడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఉప ప్రధాన కార్యదర్శి, ట్రేడ్స్‌మెన్‌ల బాధ్యుడు డీ శేషయ్య అన్నారు. సోమవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ట్రేడ్‌మెన్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యాడర్ స్కీమ్‌లు ఉన్నతంగా మార్చడానికి, చార్జీ అలవెన్సు పెంచడానికి, ఓసీపీ ట్రేడ్స్‌మెన్‌లకు, ఈఅండ్‌ఎం సూపర్‌వైజర్లకు కూడా చార్జి అలవెన్సు వర్తించే విధంగా భవిష్యత్‌లో పోరాట కార్యక్రమాలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నప్పుడు అండర్ గ్రౌండ్ ట్రేడ్స్‌మెన్‌లను ఓసీపీల్లో సీనియార్టీ ప్రకారం పోస్టింగ్ కల్పించామని, అండర్‌గ్రౌండ్ అన్‌ఫిట్ అయిన ట్రేడ్స్‌మెన్‌లకు సుటబుల్ జాబ్ సర్ఫేస్‌లో ఇప్పించామని, ప్రయోజనకరమైన ఇన్సెంటివ్ ఇప్పించామన్నారు. టీబీజీకేఎస్ అసమర్థత వల్ల ఏ ఒక్కటి అమలుకావడం లేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం తాము ముందుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వై గట్టయ, సీపీఐ నాయకులు ఎం నారాయణ, యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు వేల్పుల నారాయణ, బ్రాంచ్ కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, ట్రేడ్స్‌మెన్ నాయకులు ఎం సదానందం, ఆయా గనుల ట్రేడ్స్‌మెన్‌ల నాయకులు సంపత్, బీ మల్లేష్, రాజలింగయ్య, గోవింద రాజు, డీ శ్రీనివాసచారి పాల్గొన్నారు.

బ్లాక్‌బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



బ్లాక్‌బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

కోల్‌సిటీటౌన్: ఇటీవల ఎన్‌టీపీసీలోని స్పందన క్లబ్‌లో జపాన్ షటోరియో అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో గోదావరిఖని, ఎన్‌టీపీసీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జపాన్ షూటోరియో స్కూల్‌కు చెందిన కుల్ల శ్రావణ్, ఏ రమాశైలజ, సంజనా, సీహెచ్ అజిజ్ఞ బ్లాక్‌బెల్ట్ సెకండ్ సాధించగా ముఖిలన్ రమేష్, ఏ. సాయి వెంకటకృష్ణ, యూ. ప్రేరణ, జే ప్రణతి, ఎం. విశిష్టరెడ్డి, డీ శ్రీయ బెల్ట్ సాధించారు. ఈ బ్లాక్‌బెల్ట్‌లో ప్రతిభ సాధించిన విద్యార్థులను సీనియర్ ఇన్‌స్ట్రక్చర్ బీ. మధు, ఎం రమేష్, స్పోర్ట్స్ కరాటే రాష్ట్ర అధ్యక్షులు ఏ శ్రీనివాస్, కోశాధికారి ఎం. రామస్వామి, మహేష్, కుమార్, జీఎం(ఓ) జీఎన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏజీఎం ఐటీ ఉపాధ్యక్షులు అనీల్‌కుమార్, కార్యదర్శి ఎస్ రవీందర్‌రెడ్డి, ఎస్ ఎస్ త్రివేదియా, స్పందన క్లబ్ కమిటీ సభ్యులు, కరాటే కోచ్ శ్రీనివాస్ అభినందించారు.

ఆంధ్రజ్యోతి
5★
పెద్దపల్లి
మంగళవారం 22 ఆగస్టు 2017
పెద్దపల్లి । సుల్తానాబాద్ । ఓదెల । జూలపల్లి । ఎలిగేడు । ధర్మారం । కాల్వశ్రీరాంపూర్

సామాజిక సేవా పురస్కార్ అవార్డుకు ఎంపికైన నల్ల మనోహర్‌రెడ్డి

జూలపల్లి: మండలంలోని స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్న నల్ల నర్సింహారెడ్డి ఫౌండేషన్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ నల్లమనోహర్‌రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు గుర్తించి హైదరాబాద్‌లోని తాజ్‌బంజారా హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నల్ల మనోహర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి సేవాపురస్కార్ అవార్డును అందించారు. సీనియర్ పార్లమెంట్ సభ్యులు నంది ఎల్లయ్య, బీసీ కమిషన్ సభ్యులు వకులాభరణం, మోహన్‌రావు, దైవజ్ఞాన శర్మ, జయంత్‌రెడ్డి, సుమన్ తదితరులు ఉన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని పోస్టల్ ఉద్యోగుల ర్యాలీ

పెద్దపల్లిటౌన్: న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని సోమవారం ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ ఉద్యో గులు ర్యాలీ నిర్వహించారు. ఆరు రోజులుగా పోస్టాఫీస్ వద్ద నిరవధిక సమ్మె చేపట్టిన ఉద్యోగులు శిబిరం నుంచి అమర్‌నగర్, పెద్దమసీద్, జెండా, కమాన్, అయ్యప్పటెంపుల్ చౌరస్తాల మీదుగా దీక్ష శిబిరానికి చేరుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జీడీఎస్‌లకు ఎనిమిది గంటలు కల్పించి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని, పింఛన్ మంజూరు చేయాలని, వేధింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, నారాయణ, సంపత్, గురుమల్, రఫీ, రాము, రాకేష్, వెంకటస్వామి, అంకూస్, శ్రావణ్, మూస, గోవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.



గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

రేపు క్రీడా పోటీలు

ఎలిగేడు: మండల పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రేపు ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంఈఓ కవిత, పీఈటీ వీరన్నలు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లలో ఎంపిక నిర్వహించ బడుతుందన్నారు. టీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్ ఆవరణలో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సత్యనారాయణ 950 50 13199ను సంప్రదించాలన్నారు.

బియ్యం అందజేత

ధర్మారం: ధర్మారంలో తల్లిదండ్రులు మృతి చెందగా అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలకు సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 2500 విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, కార్యదర్శి రవీందర్‌శెట్టి, కోశాధికారి ఎలగందుల అశోక్ తదితరులు ఉన్నారు.

కస్తూర్బా పాఠశాలలో టీకాలు

సుల్తానాబాద్: మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం బాలికలకు టీకాలు వేయించారు. సుల్తానాబాద్ లయన్స్‌క్లబ్, బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆధ్వర్యంలో 157 మంది బాలికలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించారు.

ఉపాధ్యాయ సంఘం నేతల అరెస్ట్

పెద్దపల్లి కల్చరల్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇన్‌సర్వీస్‌లో ఉన్నత విద్యావకాశాలు కల్పించాలని కోరుతూ చలో డీఎస్ఈకి వెళ్తున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయసంఘ నాయకులను సోమవారం సికింద్రాబాద్‌లో అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక చవితికి మండపాలు సిద్ధం

సుల్తానాబాద్: వినాయక చవితి పండును పురస్కరించుకుని నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నెల 25న వినాయక చవితి పండుగ ఉంది. ఆరోజునే గణేష్ విగ్రహాలను, మండపాలలో ప్రతిష్ఠింపజేస్తారు. తొమ్మిది రోజుల పాటు పూజలు, భజనలు, పలు సాంస్కృతిక, భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు. ఇందుకుగాను గత గత రెండు రోజుల నుంచి మండల కేంద్రంలో వినాయక మండపాల నిర్మాణం, ఏర్పాటు పనులు చేపట్టారు. సుల్తానాబాద్‌లో దాదాపు 40 చోట్ల ఈ మండపాలకోసం తడకలు, రేకులతో బందోబస్తుగా వర్షం వచ్చినా భక్తులకు, పూజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా షెడ్డులను నిర్మిస్తున్నారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో దాదాపు 250 మండపాలను ఏర్పాటు చేయనున్నారు.


సిద్ధమవుతున్న వినాయక మండపాలు

సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలి

● నేడు బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

ధర్మారం: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నేడు ధర్మారంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు మండల బీజేపీ అధ్యక్షుడు దొనికెని తిరుపతిగౌడ్ తెలిపారు. సోమవారం ధర్మారంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలని ఆందోళనలు చేశారని ఆయన గుర్తు చేశారు. 2014లో టీఆర్ఎస్ అధికారం చేపట్టిన తర్వాత ఈ అంశంను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. ఈ సారీ సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య, జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్యలు హాజరవుతారని ఆయన వివరించారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

● జూలపల్లి ఎస్ఐ దేవేందర్

ఎలిగేడు: హిందూ, ముస్లింలు తమ పండుగలు వినాయక చవితి, బక్రీదులను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జూలపల్లి ఎస్ఐ దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జమాలోద్దిన్ తదితరులతో సమావేశం ఏర్పాటు చేసి చట్టపరమైన నిబంధనలను వివరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ నిమా తీవ్రతరమైందని ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వినాయక మంటప నిర్వాహకులు పోలీస్, విద్యుత్ అధికారుల పరిమిషన్ తీసుకోవాలన్నారు. అనుమతిలేని వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. మంటపాల వద్ద పేకాట ఆడితే కఠినచర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మండిగ రాజనర్సు, కొరుకంటి వెంకటేశ్వర్‌రావు, పల్లెర్ల వెంకటేష్, నాయకులు పెద్ద సమ్మయ్యతోపాటు పలు గ్రామాల మంటపాల ఉత్సవ నిర్వాహకులు, ముస్లిం పెద్దలు, హెచ్‌సీ పరందాములు, సిబ్బంది శ్రీనివాస్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ దేవేందర్

'అత్యాచారయత్నంపై విచారణ జరిపించాలి'

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మంగపేట ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజన నిర్వాహకురాలిపై ఇటీవల ఓ ఉపాధ్యాయుడు అత్యాచారయత్నం చేసినా ఇంతవరకు విచారణ జరగలేదని టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షుడు వంగళ తిరుపతిరెడ్డి, జంగ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీపీ సారయ్యగౌడ్‌తో పాటు కొంతమంది పెద్దమనుషులు ఈ విషయంపై మధ్యవర్తులుగా వ్యవహరించి రూ.6 లక్షలకు వెలగట్టి ఒక లక్షరూపాయలు బాధితురాలికి ఇచ్చి రూ.5 లక్ష లు స్వాహా చేసిన విషయం ఇటీవల సోషల్ మీడియాలో హల్‌చల్ చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి మంగపేట లో జరిగిన అత్యాచారయత్నం ఘటనపై విచారణ జరిపించి బాధితురాలికి న్యాయం చేసి చట్టాన్ని అతిక్రమించిన వారిపై తగుచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు ఎండీఇబ్రహీం, వెల్లుర రమేష్, కాల్వ రాధ కృష్ణారెడ్డి, జంగరాజయ్య, ద్యాగేటి రాం చంద్రం, కుర్రె రమేష్, దండిఅజయ్, సాంబయ్య, జంగ శ్రీ నివాస్‌రెడ్డి, సుధాటి కరుణాకర్‌రావు, బాస్కర్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శ్రీరాంనగర్‌లో గల మానసిక వికలాంగుల వసతి గృహంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పొన్నం చంద్రయ్యగౌడ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూషణవేని రమేష్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కలువల శ్రీనివాస్, నాయకులు, ఎంపి రఫీక్, ఎస్సీ రాజయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండలంలోని గంగారం గ్రామంలో ఆ పార్టీ నాయకులు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మేడి అశోక్‌గౌడ్, అనిల్ సాయి, పెంట రవి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీసెల్ అధ్యక్షుడిగా చందు



ధర్మారం: ధర్మారం మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన మామిడి చందును మండల బీజేపీ అనుబంధ బీసీసెల్ అధ్యక్షుడిగా, అదేవిధంగా మండల ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ సంజీవ్ నాయక్‌లను నియమించినట్లు మండల బీజే పీ అధ్యక్షుడు దొనికెని తిరుపతిగౌడ్ ఒక ప్రకటనలో ప్రకటించారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం..



ధర్మారం: తెలంగాణ రెడ్డి ఐక్యవేదిక జిల్లా కన్వీనర్‌గా ధర్మారం మండలం న ర్సింగాపూర్ గ్రామానికి చెందిన బద్దం అజయ్‌పాల్‌రెడ్డి నియమితులయ్యారు. జిల్లా కో-కన్వీనర్‌లుగా రామిడి తిరుపతిరెడ్డి,బైరెడ్డి రాంరెడ్డి, గడ్డం నర్సింహారెడ్డి,రామిడి శ్రీనివాస్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఐలయ్య యాదవ్

జూలపల్లి: జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మారం ఐలయ్యయాదవ్‌ను బీజేవైఎం జిల్లాకార్యవర్గ సభ్యునిగా నియామకం చేస్తూ సోమవారం జిల్లా అధ్యక్షుడు కోట రాంరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బీజేవైఎంను బలోపేతం చేసి కేంద్ర ప్రభుత్వపథకాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన బీజేపీరాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు లింగయ్య, ప్రదీప్‌కుమార్‌గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి కల్చరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించింది. కార్యక్రమంలో గంగాధర్, శ్రీధర్, దామోదర్‌రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

జిల్లాకు ఇక నెల్లూరు గొర్రెలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మల ఆర్థికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం కింద ఇక నుంచి జిల్లాకు కావాల్సిన గొర్రెలను నెల్లూరు జిల్లాలో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు రెండు రోజుల క్రితం పశుసంవర్ధక శాఖాధికారుల బృందం నెల్లూరుకు వెళ్లి గొర్రెలు ఎక్కడెక్కడ లభ్యం అవుతాయో ఆరా తీస్తున్నారు. దీంతో కొన్ని రోజులుగా నత్తనడకన సాగుతున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం ఇక నుంచి వేగం పెరిగే అవకాశాలు కనబడుతున్నాయి.

ఈ ఆర్థిక సంవత్సరం లో సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం కింద 10,562 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు కేవలం 519 మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెలను పంపిణీ చేశారు. ఒక్కోయూనిట్ కింద 20 గొర్రెలతో పాటు ఒక పొట్టేలును ఇవ్వనున్నారు. యూనిట్ వ్యయం లక్షా 25 వేల రూపాయలు కాగా, ఇందులో ప్రభుత్వ 75 శాతం సబ్సిడీ కింద 93వేల 750 రూపాయలు ఇవ్వనుండగా, లబ్ధిదారులు తమ వాటా కింద 32,250 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని జూన్ 20న ప్రారంభించగా, పెద్దపల్లి జిల్లాలో రెండు రోజులు ఆలస్యంగా ఆరంభించారు. గొర్రెల పంపిణీలో అక్రమాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన గొర్రెలను పంపిణీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా జిల్లాలో ఎంపికైన లబ్ధిదారులకు తమిళనాడు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొనుగోలు చేయాలని ఆదేశించింది. అయితే తమిళనాడు దూరం కావడంతో పాటు అక్కడి గొర్రెలు ఇక్కడ జీవించలేక పోతున్నాయి, ఇక్కడ వాటి ఎదుగుదల కూడా తక్కువగా ఉన్నది. ఈ ప్రాంత వాతావరణాన్ని జొడుపి గొర్రెలు తట్టుకుని జీవిస్తుండడంతో గొర్రె కాపరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు ప్రాంతంలో లభించే గొర్రెలనే కొనుగోలు చేసి తీసుకవచ్చి పంపిణీ చేయాలని కోరుతూ వస్తున్నారు. తమిళనాడు నుంచి ఇక్కడికి గొర్రెలు తీసుక రావడం దూర భారం అవుతున్నది. దీంతో పంపిణీలో తీవ్ర జాప్యమవుతున్నది. పరిస్థితిని జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ రాజన్నలు వీడియో కాన్ఫరెన్స్‌లు జరిగిన సందర్భాల్లో ఉన్నతాధికారులు, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జిల్లాకు చెందిన ఉమ్మడి జిల్లాల గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు తమ్మడవేన ఓదెలు యాదవ్, తదితరులు మంత్రి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలను పలుసార్లు కలిసి జిల్లాకు కావల్సిన గొర్రెలను తమిళనాడులో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో కొనుగోలు చేస్తే అనువుగా ఉంటుందని వివరించారు. ఎట్టకేలకూ ఐదు రోజుల క్రితం తమిళనాడులో కాకుండా నెల్లూరు జిల్లాలో కొనుగోలు చేయాలని పశుసంవర్ధక శాఖ డైరెక్టరేట్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఆ మేరకు ఆ జిల్లాకు రెండు రోజుల క్రితం డాక్టర్ల బృందం అక్కడికి వెళ్లింది. స్థల మార్పిడి జరగడంతో గొర్రెల పంపిణీ ఇక ఊపందుకోనున్నది. అయితే ఈ పథకంలో రీసైక్లింగ్‌కు పాల్పడే అవకాశాలు లేకపోలేదని తెలస్తున్నది. గొర్రెల పంపిణీలో అక్రమాలకు తావు లేకుండా సంబంధిత అధికారులు నిఘాను తీవ్రతరం చేయాలని గొర్రె కాపరులు కోరుతున్నారు.

ప్రజావాణిలో భూ సమస్యలే అధికం

● ఫిర్యాదులు స్వీకరించిన ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



అర్జీలు అందజేస్తున్న స్వీకరిస్తున్న కలెక్టర్

కలెక్టరేట్: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికసంఖ్యలో భూసమస్యలే వస్తున్నాయి. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలకు పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమస్యలను పట్టించుకోని అధికారులకు నోటీసులు జారీ చేస్తాం అన్నారు. ఈ రోజు ప్రజావాణిలో 85 ఫిర్యాదులు వచ్చాయని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాక అధికారులకు పంపించడం జరిగిందని, ప్రజావాణి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో వెంకటేశ్వర్లు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మా పాసుబుక్కులు ఇప్పించండి..

- కన్నాల గ్రామస్తులు



మాకు తాత ముత్తాల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమి సర్వే నెంబర్ 387లో 6 ఎకరాల భూమి ఉంది. దళితులమైన మేము సాగు చేసుకుంటున్నాముగాని 1-బీలో ఎవరు ఉన్నరో తెలియకుండా పోయింది. రామగిరి మండలం ఆదివారం పేటకు చెందిన బీసీ కులస్తులు మా పత్తిని పీకేశారు. ఎస్ఐకి ఫిర్యాదు చేసిన పట్టంచుకొంటలేదు. దయచేసి దొంగ పట్టాను రద్దుచేసి మా పాసుపుస్తకాలు ఇప్పించగలరు.

పట్టాభూమికి అడ్డు తగులుతున్నారు

- ముత్తారం, మచ్చుపేట గ్రామస్తులు



1990 సంవత్సరం బేగంపేట శివారులోగల సర్వేనెంబర్ 967/బీలో 6.31 ఎకరాల భూమి పట్టాదారు చిలువేరు ఓదెలు వచ్చి ఆర్ఓఆర్ ద్వారా పట్టా మార్పిడి చేయించి మాకు ఇచ్చారు. కాని ఇప్పుడు వారి మనుమలు వచ్చి ఆ భూమి మాది మా తాత మీకు అమ్మలేదు అని ఇప్పుడు వచ్చి పంట వేయనియ కుండా అడ్డుతగులుతున్నారు. దయచేసి కాపాడండి.

ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు

ఓదెల: ఇక్కడి ఆసుపత్రిలో ప్రసూతిగదిలో గర్భిణుల కోసం మెరుగైన సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామని డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం వైద్యాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎవరికీ ఎలాంటి ఆటంకం లేకుండా సౌకర్యాలు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రణాళిక అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్, సీహెచ్ఓ రవీంద్రకుమార్, హెచ్ఎస్ ఆంజనేయులు, సాగర్, సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో కార్మికోద్యమాలకు ఘనమైన చరిత్ర

కలెక్టరేట్: భారతదేశంలో కార్మిక సమస్యలపై జరిగిన ఉద్యమాలకు ఘనమైన చరిత్ర ఉందని ప్రముఖ వక్త, రచయిత, నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ అసంఘటిత కార్మికులకు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల ఆర్ఆర్‌గార్డెన్ పెద్దపల్లిలో జరుగుతున్నాయి. ముగింపు రోజు భారత కార్మికోద్యమ చరిత్రపై ప్రముఖ వక్త నర్సింహరెడ్డి ప్రసంగించారు. భారతదేశంలో కార్మికవర్గంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నారని వందల సంవత్సరాలుగా కోట్లాడి సాధించుకునన కార్మిక చట్టాలను కాలరాయాలని కార్పోరేట్‌కు సంస్థలకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వ ఉన్నాయన్నారు. నూతన ఆర్థిక విధానాలు అసంఘటిత కార్మిక సంఘం అనే అంశంపైతిరుపతిరెడ్డి మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలతో భాగమైన సరళీకరణ ప్రైవేటీకరణపై అంతీర్జాతీయకరణను అమలు పర్చడం మొదలు పెట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బంటు శ్రీనివాస్, నర్సాగౌడ్, నాయకులు కొమ్ము రవి, గుంటి సాయి, బాపన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కలెక్టరేట్: తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా గ్రామ పంచాయితీ కారోబార్ల సంఘం అధ్యక్షుడు జొన్నకంటి వెంకటేష్ అన్నారు. సోమవారం జిల్లాలోని కారోబార్లు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించడానికి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కలెక్టరేట్‌కు శాంతియూత ర్యాలీగా వచ్చి, అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కారోబార్ , బిల్‌కలెక్టర్లకు 15 వేల వేతనం, ఇతర సిబ్బందికి 10,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కాసిపేట అశోక్, నాయకులు నంది శ్రీనివాస్, బొగె తిరుపతి, పూసల సంజీవ్, సంపత్, రాకేష్, శ్రీను, భూమయ్య, రమేష్, రవి పాల్గొన్నారు.

కేసునమోదు..

ఓదెల: కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కనపర్తికి చెందిన పర్లపల్లి గ్రామస్తుడు రాజేష్‌పై ఈవ్‌టీజింగ్ కేసు నమోదు చేసినట్లు పొత్కపల్లి ఏఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. పొత్కపల్లికి చెందిన సుస్మిత అనే మహిళపట్ల ఫోన్‌లో అసభ్యంగా ప్రవర్తిస్తూ వేదింపులకు గురి చేస్తున్నందున, బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆకతాయిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్ఐ వివరించారు.

నేడు జానపద కళాకారుల ర్యాలీ

పెద్దపల్లి కల్చరల్: ప్రపంచ జానపద కళాదినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ నుంచి కళాకారులచే ర్యాలీ మొదలై తెలంగాణ తల్లి విగ్రహం వరకు కొనసాగుతుందని సాంస్కృతి కళాసంఘాల సమాఖ్య ఒక ప్రకటనలో తెలిపింది. ఈర్యాలీని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

వాటర్ ట్యాంకు వితరణ

పెద్దపల్లి టౌన్: సామాజికసేవలో వాసవిక్లబ్ ముందంజలో నిలుస్తుందని క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు కేసీజీఎఫ్ గొల్డెన్ స్టార్ సౌభాగ్య ఆధికేశవన్ అన్నారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సోమవారం వాసవి క్లబ్ సభ్యులు 1500 లీటర్ల సామర్థ్యంగల వాటర్‌ట్యాంకు అందజేశారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గొల్ల కుర్మలు

పెద్దపల్లిటౌన్: గొల్ల కుర్మలకు 75 శాతం సబ్సిడీపై అందించే గొర్రెల కొనుగోలు ప్రాంతాన్ని మార్చినందుకు గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఐబి అతిథిగృహంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆసంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తమ్మడబోయిన ఓదెలు యాదవ్ మాట్లాడారు. మొదట తమిళనాడు రాష్ట్రం నుంచి తెచ్చిన గొర్లుపటిష్టంగా లేక అనారోగ్యానికి గురైమృతి చెందాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా గొర్రెలు బాగున్నాయని ఇక్కడి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మంత్రి ఈటల రాజేందర్‌లు సీఎం దృష్టికి తీసుకెళ్ళారన్నారు. స్పందించిన కేసీఆర్ నెల్లూరు నుంచే గొర్రెలను కొనుగోలు చేయాలని పశువైద్య అధికారులకు సూచించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సంపత్ మల్లేశం, రాజ్‌కుమార్, అనీల్‌లున్నారు.

నేడు జాతీయ కనీస వేతన బోర్డు చైర్మన్ రాక

పెద్దపల్లిటౌన్: జాతీయ కనీస వేతన బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్నట్లు బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ ఠాగూర్ రాంసింగ్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. రైల్వే హమాలీలు, ఎఫ్‌సీఐ హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను గోవర్ధన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉదయం 8 గంటలకు హమాలీలు హాజరుకావాలని శిలారపు, పర్వతాలు, దాడి సంతోష్, ఒల్లె తిరుపతి, తదితరులు పిలుపునిచ్చారు.

ఆర్ఎంపీల మండల కార్యవర్గం

పెద్దపల్లిటౌన్: ఆర్ఎంపీల మండల కార్యవర్గం ఆదివారం స్థానిక సాయి గార్డెన్లో ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాజమొగిళి, అధ్యక్షుడిగా అనంతచారి, కోశాధికారిగా రామగిరి శంకర్‌లను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, రాజేశంలు తెలిపారు.

26 లోగా చైల్డ్ ఇన్‌ఫో పూర్తి చేయాలి

పెద్దపల్లి కల్చరల్: జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్, మండల విద్యాధికారులు చైల్డ్‌ఇన్‌ఫోను ఈ నెల 26వ తేదిలోగా పూర్తి చేయాలని జిల్లా విద్యార్థికారి వెంకటేశాఖాధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం స్థానిక అమర్ చంద్ కళ్యాణమండపంలో మండల విద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌తో చైల్డ్ ఇన్‌ఫోపై నిర్వహించిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, కేజీబీవీ, ఆదర్శ, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రదానోపాధ్యాయులు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాళ్లు గడువులోగా విద్యార్థుల నమోదును పూర్తి చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 207-18 సంవత్సరానికిగాను ఇన్‌స్పైర్ మనాక్ అవార్డుకు వచ్చేనెల 15వ తేదిలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని 400మంది పైబడి విద్యార్థులు ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు నీతి అయోగ్ వెబ్‌సైట్‌లో తమ వివరాలను ఆగస్టు 31లోగా పొందుపరచాలని జిల్లా సైన్స్ అధికారి రవి నందన్‌రావు తెలిపారు. జిల్లా నోడల్ అధికారి వేణుమాధవ్, ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారి హన్మంతు, జిల్లా ఉమ్మడి బోర్డు పరీక్షల కార్యదర్శి మనోహర్ ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి నగరపం చాయ తీని గ్రేడ్-3 మున్సిపాలిటీగా ప్రక టించినందుకు స్థానిక టిఆర్ఎస్ నాయకులు సోమవారం జెండా చౌరస్తాలో కేసీ ఆర్ చిత్రపటా నికి క్షీరాభిషేకం చేశారు. ఉప్పు రాజ్‌కు మార్, హన్మంతు, తబ్రెజ్, చంద్రమౌళి, ఇల్లందుల కృష్ణమూర్తి, కొలిపాక శ్రీనివాస్, వేల్పులలక్ష్మీనారాయణ, పయ్యావుల కొమురయ్య, సాబీర్, షకీల్,బండి శ్రీధర్ తదితరులున్నారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

టాస్క్‌ఫోర్స్ దాడులు

● లక్ష రూపాయల గుట్కా, 6 క్వింటాల్ పీడీఎస్ బియ్యం సీజ్

● పెద్దపల్లి జిల్లాలో 900 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం పట్టివేత

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం దాడులు నిర్వహించి అక్రమదందాలపై కొరడి గులిపించింది. సోమవారం కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడిలో విజయవాడ నుంచి కరీంనగర్‌కు అక్రమంగా తరలిస్తున్న ఇంజన్ అయిల్, గ్రీజ్ పట్టుబడింది. అనంతరం పట్టుబడిన ఇంజన్ ఆయిల్, గ్రీజ్‌లను వాణిజ్యపన్నులశాఖ అధికారులకు అప్పగించగా అనుమతులు లేకుండా, బిల్లులు లేకుండా తరలిస్తున్నందుకు యజమానులకు 1,22,400 జరిమాన విధించారు. కరీంనగర్ నివాసి అయిన పెద్ది రమేశ్, బావుపేట గ్రామంలో శ్రీసాయి ట్రేడర్స్ పేరుతో ఆటో మొబైల్‌కు చెందిన స్పేర్ పార్ట్స్, ఇంజన్ ఆయిల్, గ్రీజ్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కొన్నేళ్లుగా విజయవాడ నుంచి అక్రమంగా ఆయిల్, గ్రీజ్, స్పేర్ పార్ట్స్ కరీంనగర్‌కు తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నాడు. విజయవాడ నుంచి పెద్ది రమేష్ దుకాణానికి ఆయిల్, గ్రీజ్ తెస్తున్నాడన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేయగా షాపులో 28 డ్రమ్ములలో దాదాపు 5,600 లీటర్ల ఇంజన్ ఆయిల్ పట్టుబడింది. అనంతరం గోదాములో తనిఖీ చేయగా 6 డ్రమ్ములలో 1,080 కిలోల గ్రీజ్ కూడా పట్టుబడింది. ఈ దాడుల్లో


ఇంజన్ ఆయిల్‌ను పట్టుకున్న అధికారులు

టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, అసిస్టెంట్ కమర్షియల్స్ టాక్స్ అధికారి గుంటి బిక్షపతి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

● గుట్కా, 6 క్వింటాల్ పీడీస్ బియ్యం పట్టివేత

కరీంనగర్ దుర్గమ్మ గడ్డలోని గౌరిశెట్టి రమేశ్ ఇంటిపై టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు దాడులు నిర్వహించి లక్ష రూపాయల విలువ కలిగిన గుట్కా, పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. సిబ్బందితో దాడి చేయగా దాదాపుగా లక్ష రూపాయల గుట్కా, 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. వ్యాపారి గౌరిశెట్టి రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు తఫజుల్ హుస్సేన్, అజ్మత్ నవాజ్, అన్వరుల్లాఖాన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ రకాలుగా అక్రమాలు జరుగుతున్నాయనే విషయం తమ దృష్టికి వచ్చిందని, దీని దృష్ట్యా వాటిని నిర్వహిస్తున్న అక్రమార్కులపై టాస్క్‌ఫోర్స్ నిఘా ఉందని కరీంనగర్ పోలీసు కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు.

900ల క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం పట్టివేత

ఓదెల: మండలంలోని పొత్కపల్లిలో సోమవారం జిల్లా టాస్క్‌పోర్సు బృందం దాడులు నిర్వహించి పుల్లూరి భాస్కర్, ఇరుకుల్ల శ్రీనివాస్ అనే వ్యాపారుల గోడౌన్‌లో నిల్వ చేసిన 900 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యాన్ని పట్టుకున్నారు. టాస్క్‌పోర్సు ఎస్ఐ సంజీవ్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పొత్కపల్లిలో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వ అనుమతి లేకుండా గోడౌన్‌లో నిల్వ చేసిన మొక్కజొన్న ధాన్యం బస్తాలు లభ్యమైయ్యాయని తెలిపారు. గోడౌన్‌ను సీజ్ చేశారు. దాడిలో కానిస్టేబుల్ రవికుమార్‌తోపాటు పాల్గొన్నారు.

బంగారం మెరుగుపెడతామంటూ మోసం..

నిందితుడి అరెస్టు



నిందితున్ని అరెస్టు చూపుతున్న ఎస్ఐ

వీర్నపల్లి : బంగారానికి మెరుగులు పెడతాం అంటూ ఊర్లోకి వచ్చిన ఓ దొంగ ఏకంగా గ్రామ మహిళా సర్పంచ్‌కే టోకరా వేసి 8 గ్రాముల బంగారంతో ఉడాయించాడు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకొని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఈ నెల 16న బీహార్ రాష్ట్రానికి చెందిన బబ్లూ అనే దొంగ మండలంలోని గర్జనపల్లి సర్పంచ్ గొల్లపల్లి లక్ష్మి ఇంటికి బంగారాన్ని మెరుగుపెడతాం అంటూ వెళ్లాడు. అపరిచితుని మాయమాటలు నమ్మిన సర్పంచ్ తన మెడలోని గొలుసును అతడికి ఇచ్చింది. కాసేపు ఓ రాగిచంబులో యాసిడ్‌తో కడిగినట్లు చేసిన దొంగ అందులోని 8 గ్రాముల బంగారం మాయం చేశాడు. ఆ రాగి పాత్రను మహిళకు ఇచ్చి కాసేపయ్యాక అందులో ఉన్న బంగారం తీసుకోవాలని, వెంటనే తీస్తే చేతులకు పొక్కులు వస్తాయని చెప్పి నిందితుడు అక్కడి నుంచి ఉడాయించాడు. కొంతసేపటికి తేరుకున్న సర్పంచ్ తన బంగారం మాయమయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తుండగా తన సిబ్బందికి చిక్కడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

మల్యాల : మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండలంలోని రాంపూర్‌కు చెందిన పోగుల రాజగంగు(45) అనే మహిళకు కొన్ని రోజులుగా మతిస్థిమితం లేదు. ఆదివారం ఇంటి నుంచి వెళ్లిన రాజగంగు రామన్నపేట, రాంపూర్ రహదారి మధ్యలోని ఓ చెట్టుకు తాడుతో ఉరేసుకుంది. ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలించగా, సోమవారం ఆమె మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై నీలం రవి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో మూడు రోజులు జైలు శిక్ష

జగిత్యాల టౌన్: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు జడ్జి కాసారపు మల్లేశం సోమవారం తీర్పునిచ్చారు. సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కడమంచి గంగారాజం ఆదివారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద మద్యం తాగి వాహనం నడుతుండగా ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు. ట్రాఫిక్ ఎస్సై లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

కానిస్టేబుల్ పై దాడిచేసిన ఇద్దరి అరెస్ట్

రాయికల్ : రాయికల్ మండలం రామోజీపేట శివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ అనిల్‌పై దాడి చేసిన మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యజమాని పిన్నబోయిన గోపాల్‌తో పాటు డ్రైవర్ ఎస్.కే. దస్తగిరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు. సోమవారం రాయికల్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఇద్దరు నిందితుల అరెస్ట్‌ను విలేకరుల ఎదుట చూపించారు. ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో అక్రమంగా తరలించటమే కాకుండా అడ్డుకోబోయిన కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరు నిందితులపై పోలీసు విధులకు ఆటంకం కల్గించటం, హత్యాయత్నం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కోన్నాడు.


నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎస్సై శివకృష్ణ

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కోల్‌సిటీ: గోదావరిఖని జవహర్‌నగర్‌కు చెందిన కళ్యాణం లిఖిత్(16) అనే ఇంటర్ విద్యార్థి సోమవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మానసిక త్రిడితో ఈ ఘటనకు పాల్పడినట్టు పోలీసులు పేర్కొంటున్నారు. 10వ తరగతి పూర్తయిన లిఖిత్‌ను కరీంనగర్‌లోని ఒక డిఫెన్స్ కోచింగ్ సెంటర్‌లో చేర్పించగా ఆసక్తి లేక పోవడంతో ఇంటికి వచ్చాడు. రెండు రోజుల క్రితం ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అతన్ని చేర్పించారు. సోమవారం కళాశాలకు వెళ్లాల్సి ఉంది. అతని తండ్రి గణపతి బీ ఫార్మసీ చదువుతున్న కూతురును దిగబెట్టేందుకు వరంగల్‌కు వెళ్లాడు. తల్లి శ్రీలత మల్యాలపల్లి జెడ్‌పీ పాఠశాలలో విద్యావలంటీర్‌గా పని చేస్తున్నది. తాను కళాశాలకు వెళ్లనని, మరుసటి రోజు వెళతానని చెప్పడంతో తల్లి విధుల్లోకి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మానసిక ఒత్తిడితోనే ఈ ఘటనకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఐ మహేందర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. లిఖిత్ తల్లి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో లాల్‌బీ (80) అనే వృద్ధురాలు ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వృద్ధురాలు కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. అది తట్టుకోలేకే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీను తెలిపారు.

లడఖ్ పోలీస్ సంస్మరణ వారోత్సవాలకు...

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఎంపిక


ఎస్పీ విశ్వజిత్ కంపాటి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున లడఖ్‌లో నిర్వహించే పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో పాల్గొనే అరుదైన అవకాశం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటికి దక్కింది. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం విశ్వజిత్‌ను ఎంపిక చేస్తూ ప్రకటించడం ఒకవైపు చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో నేరేళ్ల ఘటనలో ఎస్పీని సస్పెండ్ చేయాలని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆందోళనలు, హైకోర్టులో విచారణ మానవ హక్కుల కమీషన్, జాతీయ కమిషన్ విచారణలు కొనసాగాయి. ఎస్ఐని కూడా సస్పెండ్ చేశారు. ఎస్పీపై చర్యలు తప్పవని భావిస్తున్నక్రమంలో చండీఘడ్‌లోని లడఖ్ ప్రాంతంలో ప్రతి సంవత్సరం అమరవీరులకు నివాళులు ఆర్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక పోలీస్ అధికారిని పంపించే అనవాయితీ లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి ఎంపికయ్యారు. ఐదేళ్ల క్రితం 2012లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో ఇదే గౌరవం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి జగిత్యాల ఏఎస్పీరమారాజేశ్వరికి దక్కింది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న లడఖ్‌లో జరిగే అమరుల నివాళికి దేశంలోని అన్ని రాష్ట్రాలు పోలీస్ బలగాలు ఒక ప్రతినిధిని పంపుతుంది. 1961 నుంచి జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎస్పీ విశ్వజిత్ వెళ్లనున్నారు.

కరీంనగర్‌లో చోరీ : బంగారు, వెండి ఆభరణాల అపహరణ

కరీంనగర్ క్రైం : కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లి గ్రామ పరిధిలోని విద్యారణ్యపురి కాలనీలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు ఒక ఇంటిలో చొరబడి భారీగా బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకుపోయారు. కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... తీగలగుట్టపల్లి పరిధిలోని విద్యారణ్యపురి కాలనీలో నివాసం ఉంటున్న గంట అశోక్ సత్యనారాయణ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని తన కొడకు వద్దకు వెళ్లాడు. సోమవారం ఉదయం ఇంటి పని మనిషి చూసే సరికి తాళం పగులగొట్టి ఉన్నది. ఈ విషయాన్ని అశోక్ సత్యనారాయణకు తెలిపారు. వెంటనే హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు చేరుకున్న అశోక్ సత్యనారాయణ ఇంటిలోపల బీరువాలో చూడగా బంగారు, వెండి ఆభరణాలు కనిపించలేదు.

గుర్తుతెలియని దొంగలు ఆదివారం ఆర్ధరాత్రి అశోక్ సత్యనారాయణ ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి బీరువాలో భద్రపరిచిన ముప్పది రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, 180 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకు పోయారని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

220 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ముగ్గురిని అదుపులోకి తీసుకున్న అధికారులు



నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు

పెద్దపల్లిటౌన్: మండలంలోని అప్పన్నపేట శివపార్వతి నగర్‌లోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 110 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాకకు చెందిన వనరాసి తిరుపతి, వనరాసి వీరస్వామి, వనరాసి నంబయ్య శివపార్వతి నగర్‌లో బండారి యాదగిరి మధ్యవర్తిత్వంతో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అ క్కడి నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే దందా నడిపిస్తున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, బసంత్‌నగర్, ధర్మారం తదితర ప్రాంతాల్లో బియ్యాన్ని సేకరించి ఇక్కడ ఈ ముఠాకు విక్రయిస్తున్నారు. కేజీకి 9 నుంచి పది రుపాయలు చెల్లిస్తున్నారు. ఇక్కడ పెద్ద మొత్తంలో నిల్వ జమ అవ గానే లారీలు, రైలు మార్గం ద్వారా మహరాష్ట్రకు తరలిస్తున్నారు. మహారాష్ట్ర వీ రూర్‌లో 15 నుంచి 20 రుపాయల వరకు అమ్ముతున్నారు. కొంత కాలంగా ఇదే అడ్డా నుంచి పెద్ద మొత్తంలో బియ్యాన్ని తరలించినట్లు అధికారుల తనిఖీల్లో తెలిసింది. ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆదివారం రాత్రి ఏసిఎస్‌వో కిష్టయ్య, డిటీ వినయ్‌కుమార్, సీఎస్‌డీటీ సతీష్‌రావు, మల్లికార్జున్, డీఎస్‌డీవో హబీబ్‌హుర రహమాన్ బియ్యం నిల్వ చేసిన ఇంటిని గుర్తించారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో సోమవారం తెల్లవారు జామున ఇంటిని ఎవరు అద్దెకు తీసుకున్నారన్న సమాచారం సేకరించి అక్రమ దందా చేస్తున్న ఆ ముగ్గురు వ్యక్తులను తీసుకువచ్చారు. ఇంటి తాళం తెరిపించి చూసేసరికి ఇంటి నిండా ఖాళీలేకుండా మొత్తం బియ్యం సంచులతో నింపి వేసి ఉంది. అధికారులు బియ్యం సంచులను పరిశీలించారు. సంచుల్లో సగానికిపైగా రేషన్ దుకాణం నుంచి నేరుగా ఇక్కడికి తరలించినట్లు అధికారులు గుర్తించారు. పట్టుకున్న బియ్యాన్ని డిసిఎమ్మెస్ గో దాంకు తరలిస్తామని డీఎస్‌ఓడివో హబీబ్‌హుర్ రహమాన్ తెలిపారు. రామగుండంలో 1400 లీటర్ల కిరోసిన్, కొత్తపల్లి రైల్వేస్టేషన్లో 30 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు వివరించారు. ఐపాస్ విధానం త్వరలో వస్తుందని ఈ అక్రమ దందాలకు తెరపడుతుందన్నారు.

సందర్భం...

జనపదమే జానపదం

● నేడు అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం



హుజూరాబాద్ టౌన్: జానపదం అంటే జనం నుంచి వచ్చిన మాట, పాట. మనిషి పని చేసేటప్పుడు ఆలసిపోకుండా పాడుకునే పాట. మనిషి సుఖ, దుఖాలలో పాడుకునేది పాట. గ్రామ నాగరికత సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు, అలవాట్లకు, ధాన్యం, సేద్యం, పంటలు, ఆధునికీకరణ వస్తు వినియోగం, జీవన విధానానికి నిలయం. గ్రామీణ ప్రాంతాల ప్రజల చెమట చుక్కల నుంచి పుట్టిందే జానపదం, జనపదం. పండుగలు, పనులు, కులవృత్తులు, వ్యవసాయం, గ్రామ దేవతల మొక్కులు, పెళ్లిళ్లు వంటి వాటి నుంచి జన పదాలు పుట్టుకొచ్చాయి. మనిషి పని చేసేటప్పుడు అలసిపోకుండా పాడుకునే పాటలు జానపదాలయ్యాయి. ఇందులో భక్తి రసం, హాస్య రసం, దుఃఖ రసం ఇలా అనేక రకాల పాటలు జనాల నుంచి వారి వ్యధల నుంచి పుట్టిందే పాట. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎందరో ప్రఖ్యాతి చెందిన కళాకారులు, గాయకులున్నారు. వారు జానపద కళా రూపాలను సమాజంలో చైతన్యం కోసం, సాంప్రదాయ విలువలను కాపాడటం కోసం, కళలను భావితరాలకు అందించడం కోసం కృషి చేస్తున్నారు.

సంప్రదాయాన్ని కాపాడుకుంటున్న బీరన్నలు



సైదాపూర్: కురుమ కులస్తుల ఆరాధ్య, కుల దైవమైన బీరన్న దేవుని పండుగ (పెద్దపండు)ను బీరన్న(బీరయ్య) పూజారులు నిర్వహిస్తుంటారు. ఆ పండుగలో వీరు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా ఉంటాయి. కరీంనగర్ సైదాపూర్ మం డలంలో బూడిదపల్లె, కురుమపల్లె, సోమారం, గెర్రెపల్లె, లసుమన్నపల్లె, గుజ్జులపల్లె, వెన్నేపల్లి, జాగీర్‌పల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో దాదాపు 200 మంది బీర్ల పూజారులు ఉంటారు. వీరు కురుమ కులానికి చెందిన వారైనప్పటికీ ప్రత్యేకంగా బీరన్న పూజారులుగా వ్యవహరిస్తారు. వేసవి కాలంలో వీరు బీరన్న పండుగలు చేయడానికి వెళ్తారు. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారం నుంచి మే నెల ఆఖరి వారం వరకు నాలుగు నెలలు వీరు బీరన్న పండుగలు చేసేందుకు వెళ్తుంటారు. మిగతా రోజులు కొందరు కథలు చెప్పడానికి వెళ్తుంటారు.

మహిళలకు ప్రత్యేకం కోలాటం



జమ్మికుంట: పురాతన సంప్రదాయాలపై మహిళలకు రోజురోజుకు ఆసక్తి పెరుగుతోంది. దశాబ్దాల కాలం క్రితం పురుషులు మాత్రమే కొన్ని సందర్భాల్లో కోలాటాల ప్రదర్శన ఇచ్చేవారు. కోలాటాలను నేర్చుకున్న కొంత మంది కళాకారులు బృందాలుగా ఏర్పడి దసరా, వినాయకచవితి, హోలీ ఉత్సవాల్లో ప్రదర్శించేవారు. రెండేళ్లగా మహిళలు కోలాటంపై మక్కువ చూపిస్తున్నారు. జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నృత్య కళాకారుడు మహ్మద్ ఇస్మాయిల్ గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తి కలిగిన మహిళలకు కోలాటం నేర్పిస్తున్నారు. పూర్తిగా కోలాటాల విద్య నేర్చుకున్న మహిళలను బృందాలుగా ఏర్పాటు చేస్తున్నారు. వీరు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో కోలాటాల ప్రదర్శనలు ఇస్తుంటారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో ఇప్పటికే రెండు వేల మంది మహిళలు కోలాటం నేర్చుకొని ప్రదర్శనలు ఇస్తున్నారు.

నాన్న కీర్తి అజరామరంగా నిలిచిపోవాలి...

● ఒగ్గుకథకులకు ప్రభుత్వమే మిద్దె రాములు పేరిట అవార్డు ఇవ్వాలి ● మా రెండో అబ్బాయి కళారంగం వైపు వెళుతున్నాడు..

● దివంగత ఒగ్గు కథకుడు మిద్దె రాములు కుమారుడు మిద్దె పర్శరాములు





వేములవాడ : మిద్దె రాములు ఒగ్గు కథకు పర్యాయపదం.. ఆయన వేదిక ఎక్కాడంటే తననుతాను మరిచిపోయేవారు.. కొమురెల్లి మల్లన్నగా, బీరప్పగా, నల్లపోచమ్మగా, ఎల్లమ్మగా.. ఇలా రకరకాల పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసేవారు. డోలు మోత.. దానికి అనుగుణంగా కాళ్లు, చేతులు కదిలిస్తూ.. ఆయన చెప్పే కథలు తెలంగాణ ప్రజానీకాన్ని మైమరిపించేవి.. అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం సందర్భంగా మిద్దె రాములు గురించి ఆయన కూమారుడు పర్శరాములు మాటలు మీకోసం...

మిద్దె రాములు కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం. నాన్న మల్లన్న పట్నాల వద్ద విన్న కథను ఎంతో ఆసక్తితో, పట్టుదలతో నేర్చుకుని, దానిని వృత్తిగా మార్చుకున్నారు... చదువుపై పట్టు లేకున్నా వందల కొద్దీ కథలు ఏకధాటిగా, అక్షరం పొల్లుపోకుండా చెప్పడం ఆయన ప్రత్యేకత. ఒగ్గు కథ అంటే మిద్దె రాములు మాత్రమే అని ప్రజలందరూ అనుకునే స్థాయికి ఆయన చేరుకున్నారు.. వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామంలో గీత కార్మిక కుటుంబంలో పుట్టారు. ఊళ్లో చెప్పే కథలను వింటూ ఒగ్గు కథకుడిగా మారారు. కథలు చెబుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

ఇదే సమయంలో తిప్పాపూర్‌కు వచ్చాం.. అప్పుడు నేను సంవత్సరం బాబును. ఆ సమయంలో కుటుంబ పోషణ కోసం నాన్న వేములవాడ ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు అమ్మేవారు.. ఈ వ్యాపారంలో ఉంటూ ఒగ్గు కథలు చెప్పేవారు.. కాలక్రమంలో ఆయన చెప్పే కథలకు డిమాండ్ పెరగడంతో ఒగ్గుకథను పూర్తి స్థాయి వృత్తిగా మార్చుకున్నారు. అంచెలంచెలుగా ఎదిగారు. తన ప్రతిభతో ఒగ్గు కథకు మారుపేరుగా నిలిచారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లో కళాకారుడిగా కొనసాగారు. మారిషస్, సింగపూర్, మలేషియా తదితర దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. నాటి రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు, సినారె వంటి ప్రముఖులు ఆయనను మెచ్చుకున్నారు. ఎన్నెన్నో కళా పురస్కారాలు, అవార్డులను ఆయన అందుకున్నారు. సాంస్కృతిక మండలి సభ్యుడిగా పనిచేశారు.

● ఆయన మాటతోనే నాకు ఉద్యోగం

1980లో కరీంనగర్ ఎమ్మెల్యే స్థానం కోసం జగపతిరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. ఆ సమయంలో నాన్న ఆయన తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని కథలు చెప్పి జనాలను ఆకట్టుకున్నారు. ఎన్నికల్లో గెలిచిన జగపతిరావు నాన్నగారికి ఏం కావాలో కోరుకొమ్మంటే.. నా కొడుకుకు ఏదైనా ఉద్యోగం ఇప్పించండి అని అడిగారంట. కొద్ది రోజులకు జగపతిరావు జోక్యంతో నాకు ఆర్టీసీలో రికార్డు ట్రేసర్‌గా ఉద్యోగం లభించింది. ఇప్పుడు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను.

● తాత బాటలో మనవడు..

నా చిన్నకుమారుడు వినీత్‌కు తాత లక్షణాలు వచ్చాయి. వినీత్ మా నాన్న వెంట ప్రదర్శనలకు వెళ్లేవాడు. కంజెర, డప్పు వాయిస్తాడు. జానపద పాటలు పాడుతాడు. పెద్దబ్బాయి శరత్ సీఏ చదువుతున్నాడు. నేను గతంలో ఒగ్గుకథ నేర్చుకున్నా. ఒకసారి ప్రదర్శన కూడా ఇచ్చా. నాన్నగారే వద్దన్నారు. ఈ కథలు, కళలు తిండిపెట్టవని, బాగా చదువుకుని ఏదైనా ఉద్యోగం చేయమని చెప్పేవారు.

● 2010లో మరణం..

తాను ఎంతో ప్రేమించే ఒగ్గుకథ స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహించిన 2010లో 70 సంవత్సరాల వయసులో నాన్న మృతి చెందారు. ఆయన మరణం మా కుటుంబానికి, ఒగ్గుకథకు తీరని లోటు. ఇప్పుడు మా కుటుంబలో తల్లి దేవమ్మ, నేను, నా భార్య రేణుక, కుమారులు శరత్‌కుమార్, వినీత్‌కుమార్, కుమార్తె సౌజన్య ఉన్నాం. దేవుడి దయ, నాన్న ఆశీస్సులతో ఆనందంగా జీవిస్తున్నాం.

● 2012లో మిద్దె రాములు కళాపీఠం ఏర్పాటు

మేము కళాకారులుగా రాణించకున్నా కళాకారులను ప్రోత్సహించడంలో ముందుండడానికి ప్రయత్నిస్తున్నాం. నాన్నగారి పేరిట 2012లో మిద్దె రాములు కళాపీఠం స్థాపించి ప్రతి సంవత్సరం ఒక ప్రముఖ కళాకారుడికి ఆయన పేరిట అవార్డు అందజేసి సత్కరిస్తున్నాం. ఇప్పటివరకు విమలక్క, గద్దర్, చుక్కా సత్తయ్య, ఎస్.ప్రభాకర్, రసమయి బాలకిషన్‌లకు మిద్దె రాములు స్మారక పురస్కారాన్ని అందజేశాం.

● నాన్న ప్రతిభను గుర్తించాలి..

నాన్న చనిపోయిన నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. 2010 నవంబరులో ఆయన చనిపోయినపుడు పలువురు ప్రముఖులు వచ్చి నివాళులర్పించారు. ఆ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ నాన్నకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుడప్పుడూ ఆ డిమాండ్ గుర్తుకు వస్తుంది. ఎప్పటికైనా అవార్డుకు నాన్నగారిని ఎంపిక చేస్తారని ఆశ, నమ్మకం ఉన్నాయి. నాన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అదే రోజున నాన్నగారి పేరిట ఒగ్గు కథ కళాకారులకు మిద్దె రాములు స్మారక అవార్డు అందజేసి ప్రోత్సహించాలని కోరుకుంటున్నా. ఆ విధంగా నాన్నగారి పేరు శాశ్వతంగా మిగిలిపోతుంది.



అంతరిస్తున్న అరుదైన కళ..కడ్డీ తంత్రి వాయిద్యం...



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : కడ్డీతంత్రి.. ఇదొక అరుదైన వాయిద్యం.. మిత్తుల అయ్యవార్లు ఈ వాయిద్యాన్ని వాయిస్తూ ధర్మపురి శేషయ్యగారి రామాయణాన్ని ఆలపిస్తుంటే గ్రామీణ ప్రజలు మైమరచిపోయేవారు.. ఈ వాయిద్యంపై నాలుగు తంత్రులు ఉంటాయి. మొదటి తంతి కొంచెం లావుగా, మరో మూడు సన్నవిగా ఉంటాయి. దీనిని నేలపై అడ్డంగా ఉంచి చివరకు గజ్జెలు ఉండే రెండు వెదురు పుల్లలతో వాయిస్తారు. ఈ వాయిద్యంపై రుద్రవీణ, సితార, సరోజ్, వాయిలెన్, తబలా, మృదంగం డప్పు లాంటి పదహారు ధ్వనులు వినిపిస్తాయి. ప్రస్తుతం ఈ వాయిద్యాన్ని వాయించేవారు ఉమ్మడి జిల్లా పరిధిలో ఒక్కరే ఉన్నారు.. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన 85 ఏళ్ల మంగళగిరి నర్సయ్య కడ్డీ తంత్రి కళను బతికించుకునేందకు తాపత్రయ పడుతున్నారు..

ఊరంతా డప్పు కళాకారులే...



జగిత్యాల టౌన్: జగిత్యాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామం డప్పు కళాకారులకు నిలయం ఈ గ్రామంలోని ప్రతి వ్యక్తి డప్పు కళాకారుడే కావడంతో గ్రామానికి ప్రత్యేక పేరు తెచ్చిపెట్టింది. పెళ్లిల్లు, పేరెంటాలు, సభలు, సమావేశాలు ఏవైనా సరే తిమ్మాపూర్ గ్రామ కళాకారులు హాజరై డప్పు కొడుతూ రాణిస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా డప్పుకొట్టడం వృత్తిగా భావించి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు.

పులివేషాలకు పుట్టినిల్లు భీమారం...



మేడిపల్లి మండలంలోని భీమారం గ్రామం పులివేషాలకు పుట్టినిల్లుగా మారింది. ఈ గ్రామంలో ప్రతి యేటా మొహర్రం వేడుకలను కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఈ గ్రామంలో ప్రతి ఇంటి నుంచి ఒక వ్యక్తి పులివేషాధారణ వేసి వారం రోజుల పాటు వారంలో సందడి చేస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. అనాధిగా వస్తున్న ఈ ఆచారాన్ని నేటికి పాటిస్తున్నారు.

అబ్బుర పరిచే సాధనాశూరులు...



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : అందరు చూస్తుండగానే అబ్బుర పరిచే మాయలు చేస్తారు. జల స్థంభన, అగ్ని స్థంభన, అదృశ్య స్థంభన, బెండ్ల పల్లకి, నీటిలో రంగులు తీయడం, బండలు పగుల గొట్టుకోవడం విన్యాసాలు ప్రదర్శిస్తారు.. గ్రామ కూడళ్లలో ప్రదర్శనిలిస్తూ పద్మశాలీల నుంచి సంభావన స్వీకరించి పొట్టపోసుకుంటారు సాధనాశూరులు.. ఇలా కళ్ల ఎదుటే మాయలు చేసే సాధనాశూరులు ఆదరించే వారు లేక తమ వృత్తిని వదిలి కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు.

మారిన బతుకు చిత్రం

● ఎస్సారెస్పీ కాలువల నిర్మాణంతో ప్రతి ఇంటా ధాన్యరాశులు

● మారిన జీవన ప్రమాణాలు ● మెరుగుపడిన విద్య, వైద్యం

● సాగు, తాగునీటికి తీరిన కొరత





ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయి. కాలువల్లో నీరు రావడంతో బీడు భూములన్నీ పచ్చని పంటపొలాలుగా మారాయి. 1970లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీరు అందింది. సాగునీరు సమృద్ధిగా అందుతుండటంతో ఇక్కడి భూములకు డిమాండ్ ఏర్పడింది. రైతులు ఆర్థికంగా స్థిరపడ్డారు. బతుకు దెరువుకోసం వలసలు ఆగిపోయాయి. విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చింది. పట్టణీకరణ పెరిగి వ్యాపారాలు వృద్ధి చెందాయి. ఉన్నత విద్య కోసం ఎంతో మంది విదేశాలకు వెళ్లారు. రాను రాను అభివృద్ధిలో పల్లెలు కూడా పట్టణాలతో పోటీపడుతున్నాయి.

– ఆంధ్రజ్యోతి, జగిత్యాల

ఆగిన వలసలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంతో కాకతీయ కాలువల ద్వారా సాగునీరు అందడంతో ఈ ప్రాంతంలో మెల్లిమెల్లిగా వలసలు తగ్గిపోయాయి. ఉపాధి కోసం ఈ ప్రాంతానికి చెందిన చాలా మంది ముంబాయి, సోలాపూర్, దుబాయ్‌లాంటి ప్రాంతాలకు వలస వెళ్లారు. ఇంకొందరు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లారు. పంట చేలకు కాకతీయ కాలువ నీరు రావడంతో వేలాది ఎకరాలు పచ్చని పొలాలతో నిండిపోయాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఈ ప్రాంతవాసుల జీవన స్థితిగతులను మార్చివేసింది. అప్పటివరకు ఉన్న కట్టు, బొట్టులో కూడా మార్పు వచ్చింది. రెండు పంటలకు నీరందడంతో రైతులు ఆర్థికంగా మెరుగుపడ్డారు. జీవనశైలి కూడా మారింది.

మెరుగుపడిన విద్య, వైద్యం

ప్రాజెక్ట్ నిర్మాణంతో విద్య, వైద్యంలో కూడా చాలా మార్పు వచ్చింది. పట్టణాల్లో ఆస్పత్రులు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు పెరిగాయి. చేతిలో డబ్బులు ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోగలిగారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరులో కూడా తమ పిల్లలను చదివిపించే స్థాయికి ఎదిగారు. 1975-76 తర్వాత ఈ ప్రాంతంలో ఉన్నత విద్య ప్రమాణాలు పెరుగాయి. 1985 తర్వాత విద్యా రంగంలో చాలా మార్పు వచ్చింది. అనేక మంది ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఈ ప్రాంతవాసులకు కల్పతరువుగా మారింది.

తాగునీటికి తప్పిన ఇబ్బందులు

ఎస్సారెస్పీ సాగునీటికే కాకుండా తాగునీటి కొరత కూడా తీర్చింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతవాసులకు ఇప్పటికీ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీరే ఆధారం. జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల బల్దియా ప్రజలకు ప్రతియేటా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచే మూడు, నాలుగుమార్లు నీటిని విడుదల చేసి, రిజర్వాయర్ నింపుతున్నారు. ఎన్నోమార్లు కరువుతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లితో పాటు కరీంనగర్, వరంగల్ ప్రాంత ప్రజలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తాగునీరు అందించింది. జగిత్యాల జిల్లాలోని మూడు బల్దియాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే ప్రాజెక్ట్‌లో నీటిమట్టం తక్కువగా ఉన్నా కాకతీయ కాలువకు నీటిని విడుదల చేసి రిజర్వాయర్ నింపారు. ఎల్ఎండీలో ఉన్న నీటిని కరీంనగర్ పట్టణానికి తాగునీటి కోసం సరఫరా చేస్తుండగా, దిగువనున్న వరంగల్‌కు కూడా కాకతీయ కాలువ ద్వారానే నీటిని అందిస్తున్నారు.

ఎన్టీపీసీకి సరఫరా..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీరు ఉత్తర తెలంగాణలోని రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరు అందించడమే కాకుండా రామగుండంలోని ఎన్టీపీసీ అవసరాలకు కూడా ఉపయోగపడుతోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీలు కాగా, 60 టీఎంసీల నీటిని సాగునీటి అవసరాలకు విడుదల చేస్తుంటారు. 10 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం యేటా కేటాయిస్తున్నారు. ఎన్టీపీసీ కోసం యేటా 7 టీఎంసీల నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ నుంచి పైపులైన్ ద్వారా ఎన్‌టీపీసీకి నీటిని తరలిస్తున్నారు.

ప్రతి ఇంటా వరి పంట..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు ఈ ప్రాంతంలో జొన్న, మొక్కజొన్న పంట ఎక్కువగా సాగు చేసేవారు. జొన్న అంబలి, మక్క గట్కానే ఆహారంగా తీసుకుంటుండేవారు. ప్రాజెక్టు నిర్మాణంతో జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో వరిపంట సాగు పెరిగింది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో స్థితిగతులు మారాయి...: గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఆదర్శ రైతు, నాగారం



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో మా స్థితిగతులు పూర్తిగా మారాయి. నీటి వనరులు లేక చాలా ప్రాంతాల్లో భూములన్నీ బీడులుగానే ఉంటుండేవి. శ్రీరాంసాగర్ నిర్మాణం పూర్తయ్యాక ఎన్నో మార్పులు వచ్చాయి. ఒకప్పుడు జొన్న గట్కా, అంబలి తాగి బతికాం. కాలువ నీళ్లతో వరి పంట సాగు చేసుకుని అన్నం తిన్నాం.

బీడు భూములు బంగారు నేలలుగా మారాయి..: శంకర్, కాడా సీఈ



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో బీడు భూములు బంగారు నేలలుగా మారాయి. కాకతీయ కాలువ ద్వారా నీరు రావడంతో అప్పటివరకు బీడుగా ఉన్న భూములు సస్యశ్యామలంగా మారాయి. రెండు పంటలకు నీరు ఇవ్వడం వల్ల రైతులు ఆర్థికంగా ఎదిగారు. ఈ ప్రాంతంలో జీవన స్థితిగతులు కూడా మారాయి. విద్య, వైద్యం కూడా చాలా మెరుగుపడింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో ఈ ప్రాంతవాసులు రెండు పూటలా భోజనం చేస్తున్నారు.

కాళేశ్వరంపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

● కేంద్ర పర్యావరణ బృందం రాక
● ప్రజలను సమీకరిస్తున్న టీఆర్ఎస్
● కరీంనగర్ రాజశ్రీ గార్డెన్ వేదిక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

తెలంగాణలోని కోటి ఎకరాల మాగాణాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నది. ఏడాదిలోగా పంపుహౌస్‌ల నిర్మాణ పనులు పూర్తిచేసి ఈ ప్రాజెక్టు నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించడం ద్వారా దాని ఆయకట్టుకు సాగునీరందించడంతోపాటు మిడ్ మానేరు ద్వారా ఇతర జిల్లాలకు నీటిని పంపించాలని భావిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాజెక్టు కోసం చేస్తున్న భూసేకరణకు అడ్డుతగులుతూ కోర్టుల్లో కేసులు వేయిస్తున్నదని టీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తూ వారికి ఆమోదయోగ్యం కాకున్నా బలవంతంగా భూసేకరణ చేస్తున్నదని, డబ్బులు దండుకోవడానికే రీ-డిజైనింగ్ చేసి ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని, దీనివల్ల పెద్దగా ప్రయోజనమేమీ లేదని కాంగ్రెస్ చెబుతున్నది.

● కరీంనగర్ రాజశ్రీ గార్డెన్‌లో..

ఈ నేపథ్యంలో ఈ నెల 22న కేంద్ర పర్యావరణ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది. పర్యావరణ అనుమతుల కోసం ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరగనుండగా దీనిని ప్రాజెక్టుపట్ల ప్రజల అభిప్రాయం ఎలా ఉందో చాటేందుకు వినియోగించుకోవాలని అధికార పార్టీ భావిస్తున్నది. 45 రోజుల క్రితమే ఈ ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి అందుకు రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్‌ను వేదికగా ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుకు ప్రజల ఆమోదం ఎంతగా ఉందో కేంద్ర బృందం ఎదుట ప్రదర్శించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల వద్ద గోదావరి నదిపై నిర్మించే మూడు బ్యారేజీలు, ఆ బ్యారేజీలకు అనుబంధంగా నీటిని ఎత్తిపోయడానికి నిర్మిస్తున్న పంపుహౌస్‌లతో ప్రజలకు లాభమేకాని ఏమాత్రమూ నష్టం లేదని ప్రజలు భావిస్తున్నారని ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడయ్యేలా అధికార పార్టీ చర్యలు తీసుకుంటున్నది.

● ఉమ్మడి జిల్లా నుంచి ప్రజల సమీకరణ..

ఉమ్మడి కరీంనగర్ పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలతోపాటు ఇతర ప్రజలు కూడా వచ్చి ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ మద్దతు ప్రకటించాలని ఆయా ప్రాంతాల శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు విజ్ఞప్తులు చేశారు. వారందరిని ఈ ప్రజాభిప్రాయ సేకరణ సభకు తరలించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గృహంలో శనివారం సాయంత్రం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ నెల 22న రేకుర్తిలో, 24న మెట్‌పల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ ఉన్నందున నాలుగు జిల్లాల పరిధిలోని ప్రజలు ఈ సమావేశానికి హాజరై ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలంగా ఉన్న విషయాన్ని స్పష్టం చేసేలా చూడాలని కోరారు. ఆ మేరకు ఉమ్మడి జిల్లా పరిధిలోని అందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ తమ పరిధిలోని ప్రజాప్రతినిధులకు సూచనలు జారీచేసి ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భూసేకరణ విషయంలో ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని పలు ఆందోళనలు చేపట్టిన కాంగ్రెస్‌కు మాత్రం ఈ ప్రజాభిప్రాయ సేకరణ అంశమే తెలిసినట్టు లేదు. ఆ పార్టీతోపాటు విపక్ష పార్టీల్లోను ప్రజాభిప్రాయ సేకరణపై కదలిక లేదు. ప్రాజెక్టు పరిధిలోని జిల్లాల్లో ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది. రేకుర్తిలో జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియకు కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు దీనికి హాజరువుతారు.

'181 సేవలు వినియోగించుకోవాలి'

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ఉమెన్ హెల్ప్ లైన్ 181 టోల్ ఫ్రీ నెంబర్ సేవలను వినియో గించుకోవాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మహిళలు, బాలికలపై దాడులు, హింసలు, లైంగిక వేధింపులకు అడ్డుకట్టవేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉమెన్ హెల్ప్‌లైన్ 181 సేవలపై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 181 హెల్ప్‌లైన్ మహిళలకు గృహహింస, పనిచేసే చోట, లైంగిక, వరకట్నపు వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, రవాణాల నివారణకు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి రాములు, డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమాధికారి ఎం శారద పాల్గొన్నారు.

29న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న ఉదయం 11గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

తెరుచుకున్న బ్రహ్మణపల్లి పాఠశాల

● విద్యార్థుల విజయం

పెద్దపల్లిరూరల్: విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని నెల క్రితం మూసివేసిన మండలంలోని బ్రహ్మణపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను విద్యా శాఖ అధికారులు సోమవారం తిరిగి ప్రారంభించారు. కేవలం 29 మంది విద్యార్థులే ఉన్నారని పాఠశాలను మూసివేసిన అధికారులు ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు పంపించి, విద్యార్థులను వేరే పాఠశాలల్లోకి తరలించారు. పాఠశాల తెరువాలని నెల రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. జిల్లా కేంద్రానికి చేరుకొని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టకుండా అడ్డుకున్నారు. ఇతర గ్రామాల్లో కేటాయించిన పాఠశాలకు విద్యార్థులు వెళ్లకుండా ఆందోళనలు చేశారు. పాఠశాల తెరవాలని హైకోర్టుకు పోస్టుకార్డులు పంపించారు. శనివారం న్యాయవిజ్ఞాన సదస్సుకు వచ్చిన న్యాయమూర్తులకు గోడు వెళ్లబోసుకున్న గ్రామస్థులు కార్యక్రమానికి వచ్చిన డీఈవో వెంకటేశ్వర్‌రావును అడ్డుకుని



డీఈవో కారును అడ్డుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన కారు ఎదుట బైఠాయించారు. చివరకు సోమవారం తెరు స్తామని డీఈవో ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. కాగా సోమవారం పాఠశాలకు 20 మంది విద్యార్థులు హాజరయ్యారు. హెచ్ఎం సురేంద్రకుమార్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విద్యార్థులందనీ ఒకేచోట కూర్చోబెట్టి తరగతులు నిర్వహించారు. నెల రోజులు గా పాఠశాల విషయంపై ఉద్రిక్తతంగా ఉన్న గ్రామం లో ప్రస్తుతం ప్రశాంత వాతవరణం నెలకొంది. పాఠశాలను తిరిగి తెరిపించడంలో విద్యార్థులు విజయం సాధించారని గ్రామస్థులు అంటున్నారు.

శ్రీరాంసాగర్‌కు వరద ఉధృతి

● ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు
● 19.91 టీఎంసీలకు చేరిన నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్‌కు వరద నీరు పోటెత్తింది. నిన్న, మొన్నటివరకు నీరు లేక వెలవెలబోయిన ప్రాజెక్ట్‌కు ఒక్కసారి వరద ఉధృతి పెరిగింది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్ట్‌లోకి ఒక్కరోజే 9 టీఎంసీల నీరు వచ్చి చేరింది. మహారాష్ట్రలోని నాందేడ్, విదర్భలతో పాటు నిజామాబాద్, మెదక్ ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురవడంతో ఆదివారం అర్ధరాత్రి నుంచే ఇన్‌ఫ్లో పెరిగింది. రెండు రోజులుగా ప్రాజెక్ట్‌లోకి స్వల్పంగా వరద నీరు రాగా, ఆదివారం 5 వేల క్యూసెక్కులు, సోమవారం తెల్లవారుజాము వరకు భారీగా పెరిగింది. మహారాష్ట్రలోని అంధూరా ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో అక్కడి నుంచి దాదాపు 30 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్ట్‌లోకి వచ్చి చేరింది. నిజామాబాద్ జిల్లాలోని నల్ల వాగు నుంచి దాదాపు లక్షా 20 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్ట్‌లోకి వచ్చింది. దీనికి తోడు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాపాతం నమోదు కావడంతో సోమవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి లక్షా 96 వేల క్యూసెక్కులు వచ్చింది.



శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం

మధ్యాహ్నం నుంచి కాస్త వరద నీరు తగ్గుతూ వచ్చింది. సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు 39,445 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, నీటిమట్టం 13.064 టీఎంసీలకు పెరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు లక్షా 80 వేల క్యూసెక్కులు ఉండగా, ప్రాజెక్ట్ నీటిమట్టం 16 టీఎంసీలకు చేరుకుంది. మధ్యాహ్నం 2:30 గంటలకు 1,90,930 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, నీటిమట్టం 16.487 టీఎంసీలకు పెరిగింది. మధ్యాహ్నం నుంచి కాస్త ఇన్‌ఫ్లో తగ్గుతూ వచ్చింది. సాయంత్రం 4 గంటలకు ఇన్‌ఫ్లో 1,16,765 క్యూసెక్కులు ఉండగా, నీటిమట్టం 17.601 టీఎంసీలకు చేరుకుంది. రాత్రి పది గంటలకు ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో 1,16,765 క్యూసెక్కులు ఉండగా, నీటిమట్టం 19.91 టీఎంసీ(1064.40 అడుగులు)లకు చేరుకుంది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో విష్ణుపురి, జైక్వాడ్ ప్రాజెక్ట్‌లు కూడా నిండిన్నట్లు సమాచారం. రాత్రి ఏ సమయంలోనైనా విష్ణుపురి గేట్లు తెరిచే అవకాశం ఉండడంతో ప్రాజెక్ట్‌లో నీటిమట్టం మరింత పెరిగే అవకాశముందని ఎస్సారెస్పీ అధికారులు పేర్కొంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కార్మికులకు పదోన్నతి పత్రాల పంపిణీ

జైపూర్ : శ్రీరాంపూర్ ఏరియా పరిధి ఇందారం 1ఏ భూగర్భ గనిలో ఏడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అండర్ గ్రౌండ్ కార్మికులతో పాటు ఎనిమిదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న సర్ఫేస్ గని కార్మికులకు పదోన్నతుల పత్రాలు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం ఇందారం 1ఏ గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ కాపీలను గని మేనేజర్ ఓదెలు అందజేశారు. కార్యక్రమంలో రక్షణాధికారి అజయ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ రమేశ్, సంక్షేమాధికారి ప్రకాశ్‌రావు, డిప్యూటీ మేనేజర్ ఖమ్రొద్దీన్ పాల్గొన్నారు.

'బీసీ కార్మికులు నాయకులుగా రాణించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర్‌రావు

శ్రీరాంపూర్: సింగరేణి బీసీ కార్మికులు నాయకులుగా రాణించాల్సిన అవసరం ఉందని సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో 65శాతం బీసీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని, కానీ బీసీ సంఘాలకు నాయకత్వం వహించడంలో వెనుబడుతున్నారని పేర్కొన్నారు. బీసీ వెల్ఫేర్ సొసైటీని సింగరేణి వ్యాప్తంగా విస్తరించి బలోపేతం చేయడానికి బీసీ ఉద్యోగులు, కార్మికులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకట్రావ్, కేంద్ర కమిటీ సభ్యుడు రాజేంద్రప్రసాద్, కన్వీనర్ పుప్పాల సత్యనారాయణ, కోకన్వీనర్ బాబురావు, రాళ్ళబండి రాజన్న, బిక్షపతి, నీలం సదయ్య, గోవర్దన్, రమేష్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించరా.?

● హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్

శ్రీరాంపూర్: గనుల్లో ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు స్పందించడం లేదని హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో ప్రమాదాలు సంభవించినప్పుడే అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు హడావుడి చేస్తున్నారే తప్ప కార్మికుల బాగోగులు పట్టించుకోవడంలో శ్రద్ధ చూపడం లేదని పేర్కొన్నారు. ప్రమాదాలకు కారుకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతిగౌడ్, కాల్వ శ్రీనివాస్, రాజమల్లు, అశోక్ పాల్గొన్నారు.

కార్మిక బిడ్డల సంఘం నాయకుల అరెస్టు

శ్రీరాంపూర్: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక బిడ్డల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ ముట్టడిని సోమవారం పోలీసులు అడ్డుకుని కార్మిక బిడ్డల సంఘం నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్మిక బిడ్డల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ళ నరేష్, అంబాల రాజ్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చిన తర్వాతే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూనె రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి మల్లారపు రమేష్, చిట్యాల నరేష్, ఆకుల రమేష్, నాగరాజు, బొడ్డున శ్రీనివాస్, చిలువేరు మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈఅండ్‌ఎం ఇంజినీర్లకు శిక్షణా తరగతులు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ: ఇటీవల ఈఅండ్‌ఎం ఇంజనీర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సోమవారం నిమ్ శిక్షణా తరగతులను జీఎం విజయబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. సంస్థ అభివృద్ధే లక్షంగా పనిచేయాలని సూచించారు. కొత్తగా వచ్చే టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకుంటే పనితనం మెరుగుపడుతుందన్నారు. విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ కార్మికులతో స్నేహభావంతో మెలగాలని జీఎం సూచించారు. శిక్షణా తరగతుల్లో చెప్పే అంశాలను పూర్తిగా అవగతం చేసుకుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం రవీందర్, నిమ్ డీజీఎం అశోక్‌చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'ట్రేడ్స్‌మెన్ సమస్యలను పరిష్కరించడంలో విఫలం'

మందమర్రి : ట్రేడ్స్‌మెన్ సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం విఫలమైందని ఏఐటీ యూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ట్రేడ్స్‌మెన్ నాయకులు రాందాస్ విమర్శించారు. సోమవారం వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ ఎన్నికైనా నాటి నుంచి ఏ ఒక్క హక్కైనా సాధించిందా అని ధ్వజమెత్తారు. నేడు మందమర్రిలోని తమ యూనియన్ కార్యాలయంలో ట్రేడ్స్‌మెన్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ ప్రధాన కార్యధిర్శి వాసిరెడ్డి సీతారామయ్య, అధనపు కార్యధర్శి శేశయ్యలు హాజరవుతున్నారని తెలిపారు.

'సింగరేణి' ఎన్నికలకు మోగిన నగారా

● గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల ● అక్టోబర్ 5న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు

గోదావరిఖని: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు సైరన్ మోగింది. ఈమేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ హెచ్‌ఎం శ్యాంసుందర్ సోమవారం షెడ్యూల్ విడుదల చేశారు. సంస్థ చరిత్రలో ఇవి ఆరో గుర్తింపు సంఘం ఎన్నికలు కావడం విశేషం. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 5న సింగరేణి విస్తరించిన కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని 12 ఏరియాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ పద్ధతి లో పోలింగ్ జరుగుతుంది. అదే రోజు ఏరియాల పరిధి లో లెక్కింపు ప్రారంభించి, ఫలితాలు వెళ్లడిస్తారు.



● ఈ నెల 30న ఓటర్ జాబితా..

ఈ నెల 30న అన్ని సంఘాలకు ఓటర్ జాబితా అందజేస్తారు. వచ్చే అభ్యంతరాలపై సెప్టెంబర్ 9న ఎన్నికల అధికారి తుదినిర్ణయం తీసుకుంటారు. 13న తుది ఓటర్ జాబితా ప్రకటిస్తారు. అనంతరం సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 19న ఉపసంహరణకు అవకాశమిస్తారు. 20న పరిశీలన అనంతరం, అదే రోజు గుర్తులు కేటాయిస్తారు.

● సమావేశాన్ని బహిష్కరించిన సీఐటీయూ..

గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి, డీసీఎల్సీ వద్ద జరిగిన సమావేశంలో హెచ్‌ఎంఎస్ నుంచి రియాజ్‌అహ్మద్, దశరథం, ఐఎన్‌టీయూసీ నుంచి జనక్ ప్రసాద్, నర్సింహారెడ్డి, ఏఐటీయూసీ నుంచి గట్టయ్య, సీతారామయ్య, బీఎంఎస్ నుంచి సూర్యనారాయణ, మాధవనాయక్, టీబీజీకేఎస్ నుంచి వెంకట్రావ్, మల్లయ్య, ఐఎఫ్‌టీయూ నుంచి సాదినేని వెంకటేశ్వర్‌రావు, కృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన సీఐటీయూ నాయకులు సమావేశాన్ని బహిష్కరించారు. కోడ్ ఆఫ్ డిసిప్లీన్‌లో మార్పులు లేకుండా ఎన్నికలు నిర్వహించడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ప్రతినిధులు సోమవారం ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశాన్ని సీఐటీయూ బహిష్కరించింది. ఈ మేరకు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజుగోపాల్ ఈ విషయాన్ని ప్రకటించి బయటకు వెళ్లిపోయారు.

● నేటి నుంచి ఎన్నికల కోడ్..

సింగరేణిలో ఎన్నికల నగారా మోగడంతో సంస్థలో కార్మిక ప్రయోజనాలకు సంబంధించిన ఎలాంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. కార్మికులను ప్రలోభ పెట్టే సర్క్యులర్లు, విధానాలను అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం ప్రకటించే అవకాశాలు లేకుండా పోయింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అక్టోబర్ 5న ఎన్నికలు ముగిసే వరకు 45రోజుల పాటు ఎ లాంటి ప్రయోజనాలు చేకూర్చే అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో సింగరేణిలో ప్రధాన డిమాండ్ అయిన డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం కూడా ఎ లాంటి నిర్ణయం ప్రకటించే అవకాశం లేకుండా పో యింది. ఈ పరిణామం గుర్తింపు సంఘం ఎన్నికలపై తీవ్రంగా పడనున్నది.

● కార్మిక సంఘాల రాతరాయనున్న 57వేల మంది నల్లసూరీలు..

సింగరేణి సంస్థలో 57300మంది కార్మికులు మాన్ అండ్ రోల్‌లో ఉన్నారు. అక్టోబర్ 5న జరుగనున్న ఎన్నికల్లో వీరంతా ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. సింగరేణిలోని జాతీయ, ప్రాంతీయ, విప్లవ కార్మిక సంఘాల రాత ఈ 57వేల మంది కార్మికుల చేతుల్లో ఉంది. ఎవరిని గుర్తిస్తారు, ఎవరిని తిరస్కరిస్తారో తేలనున్నది. 30వేల ఓట్లు సంపాదించుకునే శక్తి ఉన్న కార్మిక సంఘం గుర్తింపు పొందే అవకాశం ఉన్నది.

● 10శాతం కొత్త ఓటర్లు..

సింగరేణి సంస్థలో గడిచిన మూడేళ్లలో ఐదువేల నుంచి ఆరువేల మంది కొత్తగా ఉద్యోగులుగా, కార్మికులుగా చేరారు. 12వేల మంది వరకు గత ఎన్నికల నుంచి ఈ ఎన్నికల సమయం ఐదేళ్లల్లో పాత కార్మికులు రిటైర్డ్ అయ్యారు. 57వేల మంది ఉన్న సింగరేణి కార్మికుల్లో 10శాతం కొత్త ఉద్యోగులే ఉన్నారు. గుర్తింపు ఎన్నికల్లో ఈ ఓటర్లే కీలకం కానున్నారు.

● ప్రస్తుతం సంఘాల పరిస్థితి..

2012లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో మూడు జాతీయ సంఘాలకు ప్రాతినిధ్య హోదా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గుర్తింపు హోదా దక్కింది. ఆర్-3, కొత్తగూడెం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి ఐదు డివిజన్‌లలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచి మొత్తం సింగరేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా గెలిచింది. కాగా జాతీయ కార్మిక సంఘాలు అయిన హెచ్‌ఎంఎస్ ఆర్‌జీ-1, ఆర్‌జీ-2లో, ఏఐటీయూసీ ఇల్లందు, బెల్లంపల్లిల్లో, ఐఎన్‌టీయూసీ కార్పొరేట్, మణుగూరు డివిజన్‌లలో గెలిచి ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్నాయి. అక్టోబర్ 5 ఎన్నికల్లో ఎవరి పరిస్థితి ఏమవుతుందో చూడాలి.

● 17సంఘాలకు పోటీ చేసే అర్హత..

అక్టోబర్ 5న సింగరేణిలో ఆరోసారి జరుగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు 17 కార్మిక సంఘాలకు అర్హత దక్కింది. ఇందులో ఐదు జాతీయ కార్మిక సంఘాలు హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, బీఎంఎస్‌లతో పాటు విప్లవ కార్మిక సంఘాలు ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, ప్రాంతీయ సంఘాలు టీబీజీకేఎస్, గని కార్మిక సంఘం తదితర మొత్తం 17 సంఘాలకు ఈ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంది.

● అవే సంఘాలు... అదే పోటీ..

సింగరేణిలో రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అక్టోబర్ 5న ఆరోసారి జరుగనున్నాయి. 1998 తొలి ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది. అప్పుడు ఎన్నికల కాల పరిమితి రెండేళ్లుగా ఉంది. తిరిగి 2001లో రెండోసారి జరిగిన ఎన్నికల్లో కూడా ఏఐటీయూసీనే విజయం సాధించింది. 2004 ఎన్నికల సమయంలో కోడ్ ఆఫ్ డిసిప్లీన్‌లో అన్ని కార్మిక సంఘాల అనుమతితో మార్పులు చేశారు. ఎన్నికల కాలపరిమితిని నాలుగేళ్లకు పొడిగించారు. 2004లో మూడవ సారి సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ విజయకేతనం ఎగురవేసింది. నాలుగవ సారి 2008లో ఏఐటీయూసీ తిరిగి విజయఢంకా మోగించింది. 2012లో ప్రాంతీయవాద ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గెలిచింది.

'పోరాటాల అణిచివేతకు ప్రభుత్వాల కుట్ర'

మంథని(రామగిరి): దేశంలోని కార్మికుల హక్కుల సాధన కోసం చేపడుతున్న పోరాటాలను ఆణివేతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ నర్సింహా రెడ్డి ఉద్ఘాటించారు. సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ కమ్యూనిటిహాల్ నిర్వహించిన సీఐటీయు 14వ రాష్ట్ర మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలను కట్టడి చేయాలంటే క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్‌తో పాటు ఐక్యతతో ముందుకు వెళ్ళాలని సూచించారు. సింగరేణి సమస్యలు పరిష్కారం చూపకుండానే ఎన్నికల్లో వెళ్ళడం పాలకుల నైజాన్ని తెలుపుతుందన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేశారు. సీఐటీయు ఆర్జీ-3 సెక్రటరీ కొంరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సభకు రాష్ట్ర నాయకులు రాజారావు, సాయిబాబు, నర్సింహరావు, కొమురయ్య, మొగిళి, శ్రీనివాస్, వెంకటస్వామి,రామస్వామి,రాజన్న, రఘు, సదయ్య, నరహరి,వెంకన్న, హన్మంతు పాల్గొన్నారు.



మాటాడుతున్న నర్సింహారెడ్డి

ఆర్కే-5బీ గనిని సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5బీ గనిని సోమవారం టీబీజీకేఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్కే-5బీ గనిలోని 3,4వ సీమ్ డిస్ట్రిక్టులను టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, నాయకులు బంటు సారయ్య, మహిపాల్‌రెడ్డి తదితరులు కలిసి పరిశీలించి 3వ సీమ్ టన్నల్‌లో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి రెండో సీమ్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నీలం సదయ్య, మల్లారెడ్డి, నర్సింగరావు, నెల్కి మల్లేష్, సత్యనారాయణ, లక్ష్మణ్, సరోత్తంరెడ్డి, భీమయ్య, యాదగిరి, బాపురావు, మల్లేష్, నర్సయ్య, ఎల్లయ్య, అప్పయ్య, మురళీకృష్ణ, ఎల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం హెడ్డాఫీస్ ముట్టడి

శ్రీరాంపూర్: జేఎంఈటీల సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెంలోని హెడ్డాఫీస్‌ను ముట్టడిస్తామని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లో జరిగిన జేఎంఈటీల సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వై.గట్టయ్య, సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి భానుదాసు పాల్గొని మాట్లాడారు. జేఎంఈటీల పైచదువుల కోసం ఎన్‌ఓసీ ఇవ్వాలని, అలాగే జేఎంఈటీ అపాయింట్‌మెంట్ అయ్యే నాటికి ఏదైనా ఉన్నత చదువులో ఉన్నట్లయితే వారికి ఎన్‌ఓసీ ఇచ్చి చదువు కొనసాగేలా చూడాలన్నారు. అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య సమక్షంలో 75మంది బదిలీ వర్కర్లు ఏఐటీయూసీలో చేరడంలో వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, కార్యదర్శి బాజీసైదా, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్, లచ్చయ్య, మల్లేష్, దాడి రాజయ్య, శ్రీరాములు, బూర్ల విక్రమ్, సదానందం, వెంకటేశ్వర్‌రావు, నర్సయ్య, రాజేందర్, సారేందర్ పాల్గొన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపేరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కెడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.






పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి




జంతర్‌మంతర్


1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్క్యువ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా
కానీ పురిలో లేను
ఉప్పులో ఉన్నా
కానీ గుప్పులో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10

PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30

ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా - 10.50,4.25,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

KVK MULTIPLEX 11.00,2.00,10.20

ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM

షా ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ఉప్పొంగుతున్న ఓడెడ్ మానేరు

- మూడేండ్లకు ఉధృతంగా ప్రవాహం
- చెక్‌డ్యాంలు లేక వృథాగా పోతున్న నీరు


మానేరు నదిపై ఉధృతంగా ప్రవాహిస్తున్న నీరు

ముత్తారం: మూడేండ్ల క్రితం మానేరు పారకం చూసి మురిసిన రైతులు మళ్లీ ఈ ఏడాది నది ఉధృత ప్రవాహం చూసి మురిసిపోతున్నారు. ముత్తారం మండలంలోని ఓడెడ్, ఖమ్మంపల్లి గ్రామ శివారులోని మానేరు గడిచిన రెండు రోజులుగా ఉధృతంగా ప్రవాహిస్తుంది. దీంతో మానేరు ఆయకట్టు కింద ఉన్న భూములలో ఏసంగి పంటలను పండించేందుకు రైతులు సిద్ధంగా ఉండేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. వరంగల్ జిల్లా పరకాల నుంచి ఉధృతంగా ప్రవాహిస్తున్న మానేరు రైతుల పంటలకు అనకూలంగా ఉంది.

మానేరు పారుకంతో మండలంలోని ముత్తారం, ఓడెడ్, అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, గ్రామాల్లో పంటలకు సాగునీటి కరువు తీరనుంది. మూడేళ్లుగా మానేరు నది ప్రవహించక పోవడంతో గ్రామాల్లోని వ్యవసాయ బావులు, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వ్యసాయం ప్రశార్ధకంగా మారింది. కేవలం ఓడెడ్ మానేరుకు ఇరువైపుల ఉన్న రెండు వేల ఎకరాలకు సాగునీరు అందేది. మానేరు ప్రవాహంతో ముత్తారం, అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాలతో మొత్తం సూమారుగా 15వెల ఎకురాలకు సాగునీరు అందుతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే మానేరుపై ఎక్కడా చెక్‌డ్యాంలు ఏర్పాటు చేయకపోవడంతో వేల క్యూసెక్‌ల నీరు మానేరు నుంచి నదిలో కలిసి వృథాగా పోతున్నాయి. గతంలో ఓడెడ్ మానేరుపై వంతెన పనులు ప్రారంభోత్సవానికి వచ్చిన ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ జమ్మికుంట నుంచి కాళేశ్వరం వరకు ఉన్న మానేరుపై చెక్‌డ్యాంలు ఏర్పాటు చేస్తానన్న హామీ మాటాలకే పరిమితమైందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం చెక్‌డ్యాంలు ఏర్పాటు చేస్తే సాగునీరు వృథా కాకుండా నిల్వ ఉంచుకోవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజేటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది


20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) $10^{2}\ \Omega$ బి) $10^{4}\ \Omega$ సి) $10^{5}\ \Omega$ డి) $10^{6}\ \Omega$

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్పెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2 R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 198

విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్

అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి

వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.1000

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

చిరునామా: Director of Medical Education, AP, Vijayawada

వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు

కోర్సు ఫీజు: రూ.18,000

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది

కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్

అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.

ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.

క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు

క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26

యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్

అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

వెబ్‌సైట్: www.iitbmonash.org

కిటకిటలాడిన ఆలయాలు



శివలింగానికి అన్నంతో అలంకరణ



పెద్దపల్లి శివాలయంలో బారులు తీరిన భక్తులు

పెద్దపల్లి : జిల్లాలో ఆలయాలు కిటకిటలాడాయి. శ్రావణమాసంలో చివరి సోమవారం కావడం అందునా సోమావతి అమావాస్య కలిసి రావడంతో సోమవారం భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో పెద్దఎత్తు న భక్తులు తెల్లవారుజాము నుండే అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సోమవారం శివుడికి అభిషేకాలు, బిల్వపత్రంతో పూజలు చేయడం వలన సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. దీంతో ఆవరణలో ఉన్న రావి చెట్టుకు పూజలు చేస్తూ, ప్రదక్షణిలు చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం, దాని ఆవరణలోనే ఉన్న శివాలయంలో భక్తులు పెద్దఎత్తున పూజల్లో, ప్రదక్షిణల్లో పాల్గొన్నారు.



క్యారమ్స్ క్రీడాకారులకు

ఉజ్వల భవిష్యత్..!

ప్రపంచ క్యారమ్స్ ఛాంపియన్ కె.శ్రీనివాస్

ఇంటర్వ్యూ

జ్యోతినగర్ : క్యారమ్స్ ఆటకు ఉజ్వలమైన భవిష్యత్ ఉందని, ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరుగుతోందని ప్రస్తుత ప్రపంచ క్యారమ్స్ ఛాంపియన్ కె.శ్రీనివాస్ తెలిపారు. క్యారమ్స్ ప్లేయర్లకు ప్రభుత్వరంగ సంస్థలు, బహుళ జాతి సంస్థలు ఉద్యోగావకాశాలు ఇస్తున్నాయన్నారు. ఎన్టీపీసీలో జరుగుతున్న స్టేట్ కార్యమ్స్ టోర్నమెంటులో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చిన కొమరవెల్లి శ్రీనివాస్‌తో ఆంధ్రజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూ..

● క్యారమ్స్ క్రీడకు ఎలాంటి ఆదరణ ఉంది ?

చాల సంవత్సరాలుగా క్యారమ్స్ అంతర్జాతీయ క్రీడగా గుర్తింపు పొందింది. అయితే ఇటీవలి కాలం వరకు దక్షిణ ఆసియాలో ఎక్కువ ప్రాచుర్యం ఉన్న క్యారమ్స్ ప్రస్తుతం ఆసియా, యూరప్, అమెరికాలోని 24 దేశాల్లో ఆదరణ పొందుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ కంపెనీలు క్యారమ్స్ ఆటగాళ్లకు ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. కొన్ని ప్రైవేటు, బహుళ జాతి సంస్థలు క్యారమ్స్ క్రీడాకారులకు స్పాన్సర్‌షిప్ ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. ఆల్ ఇండియా క్యారమ్స్ ఫెడరేషన్ అప్ కమింగ్ క్రీడాకారులకు నెలకు 11 వేల రూపాయల ఉపకార వేతనాన్ని ఇస్తోంది. వర్తమాన క్రీడాకారులకు క్యారమ్స్‌లో ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుంది. రానున్న రోజుల్లో ఆసియా క్రీడల్లో క్యారమ్స్‌కు చోటు కల్పించే అవకాశాలున్నాయి.

● మన క్రీడాకారుల పరిస్థితి ఏమిటి?

క్యారమ్స్ కబడ్డీలాగానే మన సాంప్రదాయ క్రీడ. ఎన్నో ఏళ్లుగా దేశంలో చాలా మంది క్యారమ్స్ ఆడుతున్నారు. దీంతో అంతర్జాతీయ స్థాయిలో మన దేశం క్యారమ్స్ ఆటగాళ్లు నెంబర్ 1తోపాటు టాప్ టెన్ ర్యాంకుల్లో ఉంటున్నారు. తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రలో క్యారమ్స్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. ప్రస్తుత నెంబర్ 1 కూడా ముంబాయికి చెందిన క్రీడాకారుడే ఉన్నాడు. నేను ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్‌లో మూడో స్థానంలో ఉన్నాను.

● ప్రపంచ ఛాంపియన్ ఎప్పుడయ్యారు? కెరీర్ విజయాలేమిటి ?

2014లో మాల్దీవ్స్‌లో జరిగిన ప్రపంచ క్యారమ్స్ ఛాంపియన్‌షిప్‌లో విన్నర్‌గా నిలిచాను. ప్రస్తుత జాతీయ ఛాంపియన్‌గా కొనసాగుతున్నాను. గతంలో ఆసియా టోర్నమెంట్‌లో మూడో స్థానం, ఫెడరేషన్ కప్‌లో విజేతగా నిలిచాను. 14 సంవత్సరాలకే జాతీయ సీనియర్ క్యారమ్స్ టోర్నమెంటులో విజేతగా నిలవడం ద్వారా ఆ ఘనత సాధించిన అతి చిన్న వయస్కుడిగా గుర్తింపు పొందాను. ప్రస్తుతం నేను ప్రపంచ మూడో ర్యాంకులో కొనసాగుతున్నాను.

● మీ ప్రాక్టీస్ ఎలా ఉంటుంది ?

2004 నుంచి క్యారమ్స్ ఆడుతున్నాను. ప్రతి రోజు కచ్చితంగా 10 నుంచి 12 గంటలపాటు ప్రాక్టీస్ చేస్తాను. అలాగే కచ్చితంగా ఉదయం మెడిటేషన్ చేస్తాను. మెడిటేషన్ వల్ల ఎలాంటి ఒత్తిడినైనా అధిగమించవచ్చు. అలాగే యోగా వల్ల మన ఆట అనుకున్న నియంత్రణలో ఉంటుంది.

● తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఎలా ఉంది ?

రాష్ట్ర ప్రభుత్వం క్యారమ్స్‌ను కొంత మేరకు ప్రోత్సహిస్తోంది. అయితే మిగతా ఆటలలోని క్రీడాకారులకు ఇస్తున్నట్లుగా పెద్ద మొత్తంలో ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తే చాలా మంది క్యారమ్స్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు మంచి పేరు తీసుకు వస్తారు.

క్రీడాభివృద్ధికి ఎన్టీపీసీ కృషి

జ్యోతినగర్ : ఎన్టీపీసీ క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందని తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టీఎస్‌టీపీపీ) జీఎం ఎం.ఎన్.ప్రసాద్ అన్నారు. సోమవారం ఎన్టీపీసీ రిక్రియేషన్ క్లబ్(జ్యోతిక)లో హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టేట్ సీనియర్ క్యారమ్స్ చాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. క్రీడలను, క్రీడాకారులను ప్రో త్సహించేందుకు ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయి క్యారమ్స్ టోర్నమెంటును ఎన్టీపీసీలో నిర్వహించడంపై హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ కమిటీని ఆయన అభినందించారు. టోర్నమెంటు ప్రారంభ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ జీఎం(ఓఅండ్ఎం) రవీంద్ర, ఏజీఎం రమేష్, హెచ్‌సీఏ అధ్యక్షుడు హరనాథ్, కార్యదర్శి మదన్‌రాజ్, ఉపాధ్యక్షుడు టి.ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు, క్లబ్ కార్యదర్శి నర్సయ్య, కార్పొరేటర్లు, గుర్తింపు సంఘం నేతలు క్యారమ్స్ ప్లేయర్లు పాల్గొన్నారు.

స్టేట్ సీనియర్ క్యారమ్స్ పోటీలు ప్రారంభం...

హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే రాష్ట్ర సీనియర్ క్యారమ్స్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. పురుషులకు సింగిల్స్, డబుల్స్, మహిళలు, వెటరన్ సింగిల్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెం ట్ సందర్భంగా క్రీడాకారులకు పాయింట్ల ఆధారంగా ర్యాంకింగ్ కేటాయిస్తారు. త్వరలో జరిగే జాతీయ క్యారమ్స్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్లను ఎంపిక చేస్తారు. క్రీడాకారులకు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో భోజన, వసతి సౌకర్యాలను కల్పించారు. కాగా, టోర్నమెంటు తొలి రోజు లీగ్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి.



క్యారమ్స్ పోటీలను ప్రారంభిస్తున్న జీఎం ప్రసాద్

ఘనంగా పొలాల అమావాస్య

● ఎద్దులకు ప్రత్యేకాలంకరణ, ఊరేగింపులు

మంథని: పొలాల అమావాస్య వేడుకలను మంథని ప్రాంత ప్రజలు సోమవారం వైభవంగా జరుపుకున్నారు. ఉదయం ఇళ్ళలో ఆవుపేడ, పసుపుతో గోడకు పోచమ్మ ప్రతిమను ఏర్పాటు చేసి పసుపు, కుంకుమలు, వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఆనంతరం ఇండ్లలో 16 రకాల వంట కాలతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ పూజలు ప్రధానంగా బ్రాహ్మణ, వైశ్య కుటుంబాల్లో ఎక్కువగా జరుగుతుంటాయి. గ్రామంలో రైతులు సాయంత్రం ఎద్దులను రంగులతో ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఒకరితో మరొకరు పోటీ పడుతూ అలంకరణలో ఉన్న ఎద్దులను పట్టుకొని పరుగెత్తుతుండగా పలు వీధుల్లో ప్రజలంతా ఇళ్ళ ముందు కూర్చొని తిలకించారు. స్థానిక పోచమ్మవాడ, బోయినిపేటలో పదుల సంఖ్యలో రైతులు ఆలంకరించిన తమ ఎద్దులతో ఊరేగింపు నిర్వహించి స్థానిక శ్రీ బలవీర హనుమాన్, శ్రీ కాళింగరమ్మ మాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహారాష్ట్ర సంస్కృతిగా వర్ధిల్లుతున్న పొలాల అమావాస్య వేడుకలు గోదావరి తీరంలోని మంథని ప్రాంతంలో అనాదిగా కొనసాగుతోంది.



అలంకరణలో ఉన్న ఎద్దులు